కుక్కల దాడిలో చిన్నారికి గాయాలు



నవతెలంగాణ-మిరు దొడ్డి

కుక్కల దాడితో చిన్నారికి తీవ్ర గాయాలైన సంఘటన అక్బర్ పేట భూంపల్లి మండలం బేగంపేట గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన హన్షిత (3) ఇంటి ముందర ఆడుకొని ఇంట్లోకి వెళుతున్న సమయంలో కుక్కలు దాడి చేసి చిన్నారిని లాక్కెళ్లడంతో తలపైన తీవ్ర గాయాలు అయ్యాయి. విషయాన్ని గమనించిన స్థానికులు కుక్కల నుంచి చిన్నారిని రక్షించి భూంపల్లి ఆస్పత్రిలో చేర్పించి ప్రథమ చికిత్స చేయించారు. పరిస్థితి విషమించడం తో చిన్నారి హన్షితను 108 సిబ్బంది నాగరాజు, ప్రవీణ్‌ల సహకారంతో అంబులెన్స్‌లో సిద్దిపేట గవర్నమెంట్ హాస్పిటల్‌కి తరలించారు.

నవతెలంగాణ

మెదక్

1

మంగళవారం | 27 ఆగస్టు 2024 | www.navatelangana.com

మల్లన్నసాగర్‌లోకి గోదావరి జలాలు పంపింగ్



నవతెలంగాణ-తొగుట

మల్లన్నసాగర్‌లోకి గోదావరి జలాలు పంపింగ్ ప్రారంభించామని డీఈఈ శ్రీనివాస్ తెలిపారు. 2024-25 పంపింగ్ సీజన్‌లో 2వ విడత పంపింగ్‌లో భాగంగా మల్లన్నసాగర్ పంపు హౌస్ ద్వారా రిజర్వాయర్‌లోకి 4 పంపుల ద్వారా సోమవారం మొత్తం 5200 క్యూసెక్కుల నీటిని పంపింగ్ ప్రారంభించామని చెప్పారు. ఈ పంపింగ్‌లో ప్రస్తుతం ఆమోదించబడిన షెడ్యూల్ ప్రకారం సోమవారం నుంచి సెప్టెంబర్ 1వ తేదీ వరకు పంపులను నడుపడానికి ప్రతిపాదించామన్నారు.

ఎఫ్‌టీఎల్‌లో అక్రమంగా నిర్మించిన పెట్రోల్ బంకును కూల్చివేయాలి

అక్రమంగా అనుమతులు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-గజ్వేల్

ములుగు మండల పరిధిలోని కొక్కొండ గ్రామ శివారు ఎఫ్‌టీఎల్ పరిధిలో అక్రమంగా నిర్మించిన పెట్రోల్ బంకును కూల్చివేసి, మట్టిని తొలగించాలని సీపీఐ (ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొక్కొండ గ్రామ పరిధిలో ఉన్న చెరువులో సుమారు నాలుగైదు ఎకరాల భూమిలో సుమారు రెండు గజాలకు పైగా ఎత్తు వరకు ఇతర ప్రాంతాల నుంచి మట్టిని తీసుకొచ్చి చెరువును మొత్తం పూడ్చి వేశారన్నారు. కొక్కొండ-కొత్తూరు మధ్యలో ఉన్న రోడ్డు కింద నుంచి వేసిన నాళాలకు అడ్డంగా మట్టిని పోసి మూసి వేసి అక్రమంగా పెట్రోల్ బంకు నిర్మాణం చేపట్టారన్నారు. దీనిపై గతంలో స్థానిక రెవెన్యూ, కలెక్టర్ అధికారులకు వినతిపత్రం అందజేశామని తెలిపారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో పెట్రోల్ బంకు నిర్మించడం జరిగిందని తెలిపారు. పెట్రోల్ బంక్ నిర్మాణానికి అనుమతి ఇచ్చిన రెవెన్యూ గ్రామపంచాయతీ అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణలో నూతనంగా ఏర్పడిన హైడ్రా చెరువులు, కుంటల రక్షణకు చర్యలు తీసుకోవడం సంతోషకరమైన విషయమన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలోని కొక్కొండ చెరువులో అక్రమంగా నిర్మించిన పెట్రోల్ బంకును కూల్చి వేసి, చెరువులో పోసిన మట్టిని తొలగించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎల్లయ్య కోరారు.

బండికాదు మొండి, ఇది సాయం పట్టండి



నవతెలంగాణ- రాయపోల్

ఎక్కడ ఏ ప్రమాదం జరిగిన ఎవరికి ఏ ఆపద వచ్చిన ముందుగా ఫోన్ చేసేది 108 వాహనానికే. అలాంటి 108 వాహనానికే ఆపద వస్తే పరిస్థితి ఎలా ఉంటుంది. నిత్యం ఎంతో మందిని ప్రమాదాల బారి నుంచి కాపాడటానికి ఆస్పత్రికి తరలించే 108 వాహనమే మొరాయిస్తే ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను ఆస్పత్రికి చేర్చేది ఎవరు? ప్రమాదాల బారిన పడిన వారి ప్రాణాలను రక్షించేది ఎవరు? దౌల్తాబాద్ మండల కేంద్రంలో 108 వాహనాలను మొరాయించడంతో వాహనాన్ని సిబ్బంది తోస్తున్నారు. ఈ చిత్రాన్ని చూస్తుంటే పాత సినిమాలోని "బండి కాదు మొండి ఇది, సాయం పట్టండి" అనే పాట గుర్తుకు వస్తుంది. దౌల్తాబాద్, రాయపోల్ రెండు మండలాలకు కలిపి ఒకే ఒక్క 108 వాహనం ఉంది. అది కూడా ఇలా మొరాయించడంతో అత్యవసర సమయంలో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే రాయపోల్ మండలానికి 108 వాహనాన్ని కేటాయించాలని మండల ప్రజలు ఎమ్మెల్యే, ఎంపీ, జిల్లా అధికారులకు ఎన్నోసార్లు విజ్ఞప్తి చేశారు. పలు పత్రికలలో వార్తలు కూడా ప్రచురించబడ్డాయి. అయిన రాయపోల్ మండలానికి నూతన 108 వాహనం మంజూరు కాలేదు. నూతన 108 వాహనం దేవుడెరుగు ఉన్న వాహనమైన పూర్తిస్థాయి కండిషన్‌లో ఉండేటట్లు చూడాలని ప్రజలు వాపోతున్నారు.

ఘనంగా కామ్రేడ్ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి జయంతి వేడుకలు



నవతెలంగాణ-కౌడిపల్లి

నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ చిలుముల విఠల్ రెడ్డి 112వ జయంతి వేడుకలు సోమవారం నిర్వహించారు. కౌడిపల్లిలో విఠల్ రెడ్డి కోడలు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు చిలుముల సుహాసిని రెడ్డి, మనుమడు నిరంజన్ రెడ్డి మనమరాలు విమల రెడ్డి ఆధ్వర్యంలో విఠల్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కౌడిపల్లి ఎస్బీఐ బ్యాంకు ముందు విఠల్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సుహాసిని రెడ్డి మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గంలో ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది నిరుపేదల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేసిన నాయకుడు స్వర్గీయ విఠల్ రెడ్డి అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి మాజీ సర్పంచ్ చిలుముల వెంకటేశ్వర రెడ్డి, చిలుముల దుర్గారెడ్డి, ఓబలషి రమేష్ గౌడ్, సిద్ధిరాములు, శ్రీనివాస్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

కారు ఢీకొని విద్యార్థికి గాయాలు

గుర్రాల గొంది ఎస్సీ బాలుర గురుకుల పాఠశాల వద్ద ఘటన



నవతెలంగాణ-సిద్ధిపేట రూరల్

కారు ఢీకొని విద్యార్థికి గాయాలైన ఘటన సోమవారం నారాయణరావు పేట మండల పరిధిలోని గుర్రాల గొంది ఎస్‌సి బాలుర గురుకుల పాఠశాల దగ్గర జరిగింది. కళాశాల ప్రిన్సిపల్ దుర్గారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం నారాయణరావుపేట గ్రామానికి చెందిన మనోజ్ కుమార్ గుర్రాల గొంది సాంఘిక సంక్షేమ గురుకుల బాలల కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. గ్రామంలో బంధువు చనిపోతే మనోజ్‌ను 15 రోజుల క్రితం తల్లిదండ్రులు ఇంటికి తీసుకెళ్లారు. విద్యార్థి మనోజ్ సోమవారం మధ్యాహ్నం సమయంలో అనుమతి లేకుండా గోడదూకి కళాశాలలోకి వెళ్ళాడు. తిరిగి కొద్దిసేపటికి గోడ దూకి బయటకు వెళ్ళాడు. విద్యార్థి రహదారి దాటుతున్న క్రమంలో కారు ఢీకొట్టింది. దీంతో మనోజ్‌కుమార్ కాలుకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు 108 కు సమాచారం అందించగా వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం కుటుంబీకులు పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్టు తెలిపారు.

పోటాపోటీగా యూత్ కాంగ్రెస్ ఎన్నికలు

నవతెలంగాణ -న్యాల్ కల్

మండలంలోని గ్రామాల్లో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోసం ఎన్నికల ప్రచారం పోటాపోటీగా కొనసాగుతుంది. కాంగ్రెస్ పార్టీలో గంగ్వార్ గ్రామానికి చెందిన చామల జీవన్ రెడ్డిని ఆశీర్వదించి గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ యువకులు ముమ్మర ప్రచారం చేపట్టారు. గత 10 సంవత్సరాలుగా ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడిగా చామల జీవన్ రెడ్డికి పని చేసిన గుర్తింపు ఉందన్నారు. గ్రామాల్లో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడికి ఎన్నికలు ఆన్లైన్ ద్వారా ఓట్లు వేస్తున్నారు. 18 నుంచి 35 సంవత్సరాలు గల యువతీ యువకులు ఆన్‌లైన్‌లో ఓటు వేసి గెలిపించాలని కోరారు .

'ఇన్‌స్పైర్'కు... వినూత్న నమూనాలు

- శాస్త్రీయ దృక్పథంతో కూడిన ప్రదర్శనలు
- ప్రతి పాఠశాల నుంచి కనీసం 5 నమునాలు
- సెప్టెంబర్ 15 వరకు ఛాన్స్
- ఉత్తమ నమూనాకు రూ.10 వేలు
- ఉమ్మడి జిల్లాల్లో ఎగ్జిబిట్ల తయారీ షురూ



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం 'ఇన్‌స్పైర్ మనక్' పథకాన్ని నిర్వహిస్తుంది. దేశ వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో 6 నుంచి పదో తరగతి వరకు చదివే విద్యార్థుల నుంచి వివిధ రంగాల్లో వినూత్నమైన ప్రదర్శనలకు పోటీ నిర్వహిస్తుంది. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ప్రయివేట్ స్కూల్స్ విద్యార్థులను ఇన్‌స్పైర్ కార్యక్రమానికి ప్రోత్సహించి సన్నద్ధం చేయాలని జిల్లా కలెక్టర్లు, విద్యా శాఖ అధికారులు, సైన్స్ అధికారులు ఆదేశించారు. మెదక్ జిల్లాలో 152 ఉన్నత పాఠశాలున్నాయి. వీటిల్లో 56 వేల మంది వరకు చదువుతున్నారు. సంగారెడ్డి, సిద్ధిపేట జిల్లాల్లోనూ 400 ఉన్నత పాఠశాల లున్నాయి. వీటిల్లోనూ లక్ష మంది వరకు విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. 6 నుంచి 10 వ తరగతి చదువుతున్న విద్యార్థుల్లో ఆలోచనా శక్తి, కొత్త విషయాలపై పట్ల అవగనహ, పరిశీలనా శక్తి పెంచేందుకు గతంలో సైన్స్‌ఫేర్ నిర్వహించేది. కేంద్ర ప్రభుత్వం జాతీయ, రాష్ట్ర, జిల్లా, పాఠశాల స్థాయిలో ఇన్‌స్పైర్ మనక్ కార్యక్రమం చేపట్టింది. అందులో ప్రతి పాఠశాల నుంచి కనీసం 5 నమూనాలపైనా ప్రదర్శించాలని విద్యా శాఖ ఆదేశించింది. ఈ మేరకు మూడు జిల్లాల్లో 1800 వరకు నమూనాల్ని ప్రదర్శించేలా ప్రయత్నం చేయాలని జిల్లా కలెక్టర్లు ఆదేశించారు.

> 'నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు' 'తరగతి గదుల్లోనే భారత దేశ భవిష్యత్య రూపుదిద్దుకుంటుంది' అన్న డాక్టర్ కోఠారీ మాటలు నిజం కావాలంటే మన విద్యా విధానంలో పెను మార్పులు రావాలి. విద్యార్థులు వివిద రంగాల్లో నైపుణ్యం పెంచుకోవాలి. శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలి. మూస పద్ధతి చదవులకే పరిమితం కాకుండా విద్యార్థుల్లో నెలకొన్న సృజన శీలతను పసి గట్టాలి. ఆయా రంగాల పట్ల లోతైన అవగహనను పెంచేలా ప్రయోగాలకు పదును పెట్టాలి. తద్వారా శాస్త్రీయ దృక్పథం పెరిగి కొత్త కొత్త వినూత్న ఆవిష్కరణలకు ఆజ్యం పోస్తారు. కనీసం ఏడాదికోసారి నిర్వహించే ఇన్‌స్పైర్ కార్యక్రమాల్లోనైనా విద్యార్థుల్ని ప్రోత్సహించేలా విద్యా శాఖ కృషి చేయాలి. అందులో భాగంగా 'ఇన్‌స్పైర్' కార్యక్రమానికి విద్యార్థులను సంసిద్ధం చేయాలి.

సెప్టెంబర్ 15 వరకు గడువు

కేంద్రం నిర్వహించే ఇన్‌స్పైర్ మనక్ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఇప్పటికే ఎగ్జిబిట్‌ల ఆన్‌లైన్ నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైంది. సెప్టెంబర్ 15 వరకు అవకాశమున్నందున ఎక్కువ నమూనాల ప్రదర్శన కోసం ప్రయత్నించాలని విద్యా శాఖ అధికారులు ఆయా ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల్ని ఆదేశించారు. ప్రతి స్కూల్ నుంచి 5 నమూనాల్ని ఆన్‌లైన్‌లో నామినేషన్ వేయాలని సూచించారు. ఇన్‌స్పైర్ ప్రదర్శనల ద్వారా విద్యార్థుల్లో ఉన్న సృజనాత్యను వెలికితీయడంతో పాటు కొత్త కొత్త ప్రయోగాల పట్ల మరింత ఆసక్తి, అవగహన పెంచేందుకు దోహదపడుతుంది. ఇప్పటికే ఆయా ఉన్నత పాఠశాలల్లోని కొందరు విద్యార్థులను ఎంపిక చేసి ఏఏ రంగానికి సంబంధించిన ప్రదర్శన ఇవ్వాలనేది ఎంపిక చేస్తున్నారు. కొందరు ఉపాధ్యాయులు గణితం, సైన్స్, ఇతర సామాజిక అంశాలకు సంబంధించిన నమూనాల్ని ఎంపిక చేస్తున్నారు. పాఠశాలల వారిగా తయారు చేయబడిన ఇన్‌స్పైర్ నమూనాలను జిల్లా స్థాయిలో ప్రదర్శిస్తారు. అందులో వినూత్నమైన ఉత్తమ 10 ప్రదర్శనలను ఎంపిక చేసి రాష్ట్ర స్థాయిలో జరిగే ప్రదర్శనలో పాల్గొంటారు. అందులోనూ ఉత్తమమైన 10 నమూనాల్ని ఎంపిక చేసి జాతీయ స్థాయిలో రాష్ట్ర పతి భవన్‌లో జరిగే ప్రదర్శనలో ప్రదర్శిస్తారు. నేషనల్ ఇన్నోవేషన్ పౌండేషన్ శాస్త్రవేత్తలు పరిశీలించి ఉత్తమమైన ప్రదర్శనకు సంబంధిత విద్యార్థి ఖాతాలో రూ.10 వేలు జమ చేస్తారు. ఎగ్జిబిట్ తయారీ కోసం రూ.5 వేలు, రవాణా ఖర్చులకు రూ.5 వేల చొప్పున ఉపయోగించుకునే వీలుంటది.

ఇన్‌స్పైర్ పట్ల నిరక్షం వహిస్తే చర్యలు: వెంకటేశ్వర్లు, జిల్లా విద్యా అధికారి



ప్రభుత్వ, ప్రయివేట్ ఉన్నత పాఠశాలల నుంచి విధిగా కనీసం 5 నమూనాల చొప్పున ఇన్‌స్పైర్ కార్యక్రమంలో భాగస్వాములు అయ్యేలా ప్రయత్నించాలి. ఇన్‌స్పైర్ పట్ల నిర్లక్షంగా వ్యవహిరిస్తే చర్యలు తప్పవు. విద్యార్థుల్లో ఆవిర్కర్ణాత్మక ఆలోచన ఎలా పెంపొందించాలి, తమ చుట్టూ ఉన్న సమస్యలపైన ఎలా పరిశీలన, పరిశోధన చేసి వినూత్న పరిష్కారాలు ఎలా రాబట్టాలి అనే ఐడియాలను ఎలా ఇన్‌స్పైర్ మనక్ ఆవార్డు సాధించాలనే పట్టుదలను విద్యార్థుల్లో కల్పించాలి. ఆవార్డ్స్ కోసం నామినేట్ చేయాలి. రకరకాల వేదికల ద్వారా ఉపాధ్యాయులకు ప్రేరణను కల్పించడం జరిగింది. ఇన్‌స్పైర్ నామినేషన్లు జిల్లా టార్గెట్ మేరకు పూర్తి చేయాలి. ఇందు కోసం జిల్లా, డివిజన్, మండల స్థాయి కమిటీలు ఏర్పాటు చేసి ఏవైన సందేహాలుంటే వాటి ద్వారా నివృతి చేసుకోవాలి. ప్రతి ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు తప్పనిసరిగా ఈ నెల చివరి వరకు నామినేషన్లు పూర్తి చేయాలి. లేని ఎడల శాఖపరమైన చర్యలు తీసుకోబడతాయి. సెప్టెంబర్ 15 వరకు వేచి చూడడం ద్వారా సర్వర్ డౌన్ అయ్యే అవకాశముంది.

కావేరి కంపెనీకి కట్టబెట్టిన స్థలాన్ని ప్రభుత్వం తీసుకోవాలి

- సీపీఐ (ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య



నవ తెలంగాణ -గజ్వేల్

కావేరి కంపెనీ గత ప్రభుత్వం కట్టబెట్టిన స్థలాన్ని ప్రభుత్వం తీసుకోవాలని సీపీఐ (ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య డిమాండ్ చేశారు. గజ్వేల్ నియోజకవర్గంలోని మర్కుక్ మండలం పాములపర్తి గ్రామం పరిధిలో ఉన్న మధిర బండలు గ్రామం గ్రామ కంఠం సుమారు 30 ఎకరాల భూమిని కావేరి కంపెనీకి యూనివర్సిటీ కోసం ఉచితంగా కట్టబెట్టిందని తెలిపారు. దీని విలువ సుమారు రూ.100 కోట్ల పైబడి ఉంటుందని, దీనిని ప్రభుత్వం తిరిగి తీసుకోవాలని సందబోయిన ఎల్లయ్య డిమాండ్ చేశారు. సోమవారం బండల గ్రామాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండపోచమ్మ ప్రాజెక్టు అనుకొని ఉన్న ఈ భూమిలో ప్రారంభంలో 50 కుటుంబాలు తర్వాత 30 కుటుంబాలు నివసించేవన్నారు. కావేరి పరిశ్రమ నిర్మాణం కోసం ఇతర ప్రాంతాల నుంచి పెద్ద మొత్తంలో మట్టి తీసుకొచ్చి పోయడం వల్ల గ్రామం మొత్తం నీటిలో మునిగిపోయిందన్నారు. తద్వారా ఆ గ్రామానికి దారి లేకుండా చేసి బలవంతంగా గ్రామం లేకుండా చేశారని ఆరోపించారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో కావేరి సిఎస్ఆర్ ఫండ్స్ ఇండ్లు నిర్మించిన ఆ స్థలం కూడా అసైన్మెంట్ ల్యాండ్ అని అన్నారు. ప్రస్తుతం ఈ కావేరి పరిశ్రమ బండలు గ్రామ కంఠం భూమి గత ప్రభుత్వం, అప్పుడున్న కలెక్టర్ వెంకట్రామిరెడ్డి అక్కడున్న ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి ఆగమేఘాల మీద ప్రజలను అక్కడి నుంచి తరలించి పరిశ్రమకు స్థలం అప్పగించడం జరిగిందన్నారు. దానిని తిరిగి ప్రభుత్వం తీసుకుని ప్రజా ఉపయోగాలకు వినియోగించాలని డిమాండ్ చేశారు. మర్కుక్ మండలంలోని అనేక గ్రామాలలో అసైన్మెంట్ భూములు పేదల చేతుల్లో లేకుండా రికార్డులు మారాయన్నారు. వాటిని పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అసైన్మెంట్, ప్రభుత్వ స్థలం నుంచి పెద్ద మొత్తంలో మట్టి తవ్వకాలు జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వ యంత్రాంగం చూసీ చూడనట్లు వ్యవహరిస్తుందని వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఎలుగుబంటి దాడిలో రైతుకు తీవ్ర గాయాలు



నవతెలంగాణ-హవేలి ఘనపూర్

రైతు పొలం వద్ద ఎలుగుబంటి దాడిలో రైతుకు తీవ్ర గాయాలైన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. హవేలిఘనపూర్ మండలం దూపిసింగ్ తండాలో రైతు మెగావత్ రవి పై ఎలుగుబంటి దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. ఉదయం వరి పోలానికి నీళ్ల పెట్టడానికి వెళ్ళిన రవిపై ఒక్కసారిగా ఎలుగుబంటి దాడి చేసిందని కుటుంబ సభ్యులు తెలిపారు. దాడిలోఎడమ దవడ, చెవి, కాళ్ళకు తీవ్ర గాయాలు అయ్యాయి. పక్క పొలాల్లోని రైతులు వచ్చి ఎలుగు బంటిని చెదరగొట్టగా ఏలుగు బంటి అడవిలోకి వెళ్ళి పోయింది. తీవ్ర గాయాలైన రైతు రవిని మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం అక్కడి నుంచి మెదక్‌లోని ఓ ప్రవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం అతని పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. అటవీశాఖ అధికారులు, సిబ్బంది సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. తీవ్రంగా గాయపడ్డ రవికి చికిత్స కోసం రూ.10 వేలు అందజేసినట్లు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మనోజ్ తెలిపారు. ప్రభుత్వపరంగా పరిహారం చెల్లిస్తామని ఆయన తెలిపారు.

ప్రజలు నిర్బయంగా పోలీసు సేవలు వినియోగించుకోవాలి

- జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి



నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవలను వినియోగించుకోవచ్చని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదిదారుల నుంచి ఫిర్యాదులు జిల్లా ఎస్పీ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్‌ల ఎస్ఐ, సీఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలు నిర్భయంగా మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవలను వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజా సమస్యలపై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ, ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్నామని తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఎలా ఉంది?

ప్రజలతో మాజీ ఎమ్మెల్యే ముఖాముఖి..



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఎలా ఉంది.. సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్‌రెడ్డి ప్రజలతో నేరుగా చర్చించారు. మండల ంలోని అనంత్‌సాగరర్ గ్రామంలో అనారోగ్యంతో ఇటీవలే మృతి చెందిన పలువురి కుటుంబాలను సోమవారం రోజున పరామర్శించడానికి వెళ్లిన ఆయన.. ముందుగా ఛాయ్ తాగుతూ అక్కడి ప్రజలతో ముఖాముఖి ఏర్పాటు చేసి మాట ్లాడారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రైతు బంధు రాలేదని.. రైతు రుణమాఫీ సరిగా చేయలేదని ప్రజలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అలాగే ఈయేడు వర్షాలు సరిగా కురవడం లేదని.. బోర్ల ద్వారా పంట పొలా లు సాగు చేసుకుందామనుకున్నా కరెంటు కూడా సరిగా ఉండడం లేదని చెప్పుకొచ్చారు. లో ఓల్టేజ్ కరెంటు వల్ల ట్రాన్స్‌ఫార్మర్లు పేలిపోవడం, బోరు మోటర్లు కాలిపోవడం జరుగుతున్నాయని.. మళ్లీ పాత రోజులు గుర్తుకు వస్తు న్నాయని ఆయన ఎదుట పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎవ్వరూ ఆందోళన పడొద్దని.. అందరికీ తా ను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామంలో అనారోగ్యంతో చనిపోయిన పలువురి కుటుంబా లను పరామర్శించారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాల్లో సీఎం రిలీఫ్ ఫండ్ అందించారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ రాజు, ఉపసర్పంచ్ సిద్దు, మండల పార్టీ ఉపాధ్యక్షులు నర్సింలు, నాయకులు సంగారెడ్డి, లక్ష్మ న్న, అంబయ్య, కేశవులు సెట్, సురేష్ తదితరులు ఉన్నారు.

పోలీసు సిబ్బంది అత్యుత్సాహం



నవ తెలంగాణ - మిరుదొడ్డి

చట్టం ఎవరికీ చుట్టం కాదు... అలాగని అర్హత లేని వారు సైతం పై నిబంధన మరిచి పోయి అధికారుల మాదిరిగా విధులు నిర్వహించడం కూడా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం కిందకే వస్తుందనే విషయాన్ని గ్రహించని పలువురు పోలీస్ సిబ్బంది ప్రజలు, రైతుల పట్ల చూపిస్తున్న అత్యుత్సాహంతో ప్రజలు, రైతులు తీవ్ర ఆగ్రహానికి గురవుతున్నారు. మిరుదొడ్డి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న హెూం గార్డు, వాహన డ్రైవర్ లు సైతం పోలీస్ ఉన్నతాధికారుల వలె స్థానిక వాహనదారులను ఆపి వాహన ధృవ పత్రాలు, ఇతర డాక్యుమెంట్ల గురించి ఆరా తీస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతులు, ప్రజలు వాపోతున్నారు. సాధారణంగా ప్రయాణికుల వాహనాలను ఆపి తనిఖీ చేయడానికి పోలీస్ అధికారులకు మాత్రమే అధికారం ఉంటుంది. అందులోనూ వారు వాహన చోదకులను ఒత్తిడికి గురి చేయడం, వారి వాహనానికి సంబంధించిన తాళంచెవిలను ఎట్టి పరిస్థితుల్లోనూ లాక్కోవడానికి కూడా వీలు లేదు. కానీ ఇవేమీ లెక్క చేయకుండా మిరుదొడ్డి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ స్టేషన్ వాహన డ్రైవర్ చేతిలో లాఠీ పట్టుకొని, యూనిఫామ్ లేకుండానే వచ్చి పోయే వాహనదారుల వాహనాలు ఆపి వారిని తనిఖీ చేస్తూ ఇబ్బందులకు గురి చేశారు. సోమవారం రోజున మిరుదొడ్డి గ్రామంలోని హనుమాన్ దేవాలయ సమీపంలో పై స్థాయి అధికారి లేకుండానే యూనిఫామ్ లేకుండా చేతిలో లాఠీ పట్టుకొని వాహన డ్రైవర్ రోడ్డు పైకి వచ్చి అటుగా వెళ్లే వాహనదారులను ఆపి వారికి ఫైన్ వేయడం, లేదంటే వారి వాహనాలకు సంబంధించిన తాళం చెవిలను లాక్కోవడం చేయడంతో గ్రామస్తులు, రైతులు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. నిజానికి పోలీస్ స్టేషన్ పరిధిలో స్థానికంగా ఉండే వారు ఇతర ప్రాంతాలకు వెళ్తే తప్ప స్థానికంగా వాహనంపై ప్రయాణించే సమయంలో హెల్మెట్ ధరించాల్సిన అవసరం లేదనే విషయాన్ని స్వయంగా కోర్టులే నొక్కి చెప్పాయి. అంతేకాకుండా పొలం పనులపై వెళ్లే రైతులు సాధారణంగా హెల్మెట్ లేకుండానే తమ పొలాలకు వెళ్లి పనులు ముగించుకొని అలసిపోయి వస్తున్న తరుణంలో ఇలాంటి పోలీస్ సిబ్బంది వారిని డాక్యుమెంట్‌ల పేరుతో ఇబ్బందులకు గురి చేయడం ఎంత వరకు సమంజసమని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇతర ప్రాంతాల నుండి ప్రయాణం చేసే వారిని ఆపి వారి గమ్యాన్ని సురక్షితంగా చేరుకోవడానికి సదరు పోలీస్ అధికారులు వాహన తనిఖీ చేసి పలు సూచనలు ఇవ్వాల్సి ఉంటుంది. లేని తరుణంలో తప్పనిసరి అయితే జరిమానా విధించాలి. కానీ వాహనాలను ఆపడానికి ఎలాంటి అధికారమూ లేనటువంటి కింది స్థాయి సిబ్బంది అందులోనూ సివిల్ డ్రెస్‌లో ఉండడం, చేతిలో లాఠీ పట్టుకొని స్థానికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. దీనిపై ఉన్నత స్థాయి అధికారులు చొరవ చూపి కింది స్థాయి సిబ్బందిపై తగిన చర్యలు తీసుకొని తమకు ఉపశమనం కల్పించాలని స్థానికులు, రైతులు కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



నవతెలంగాణ-రామచంద్రాపురం

గుర్తుతెలియని మహిళ రోడ్డు దాటుతుండగా ఓ అశోక్ లేలాండ్ వాహనం ఢీకొట్టి మహిళ మృతి చెందింది. ఈ ఘటన రామచంద్రాపురం పట్టణం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జాతీయ రహదారి పై జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం ఉదయం సుమారు 4 గంటల సమయంలో పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద యూటర్న్ సమీపంలో గుర్తుతెలియని మహిళ (సుమారు 45 ఏండ్ల వయస్సు) రోడ్డు దాటుతున్నది. అదే సమయంలో లింగంపల్లి వైపు నుంచి పటాన్చెరు వైపు వెళుతున్న ఎంహెచ్25ఏజే2235 అనే అశోక్ లేలాండ్ ట్రాలీ డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ రోడ్డు దాటుతున్న మహిళను ఢీ కొట్టాడు. దాంతో మహిళ తలకు తీవ్ర గాయాలై.. అక్కడికక్కడే మృతి చెందింది. అలాగే రోడ్డు పక్కన ఉన్న హెూండా యాక్టివా వాహనాన్ని సైతం టిప్పర్ ఢీకొట్టగా దాని పైన ఉన్న అసాబ్ ఎడమ కాలుకు గాయాలయ్యాయి. రోడ్ సేఫ్టీ కానిస్టేబుల్ దశరథ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు.

మంత్రి దామోదర్‌ను కలిసిన విద్యుత్ శాఖ అధికారులు



నవతెలంగాణ-జోగిపేట

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి.దామోదర్ రాజనర్సింహను సంగారెడ్డి జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ (ఆపరేషన్) ఐ.శ్రీనాథ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. సోమవారం హైదరాబాదులోని మంత్రి నివాసంలో ఆయనను కలిశారు. జిల్లాకు కొత్తగా బదిలీపై వచ్చిన సందర్భంగా మంత్రిని కలిసి విద్యుత్ శాఖకు సంబంధించిన విషయాలను వివరించారు. విద్యుత్తు సేవలు సమర్థవంతంగా నిర్వర్తించాలని మంత్రి సూచించినట్టు శ్రీనాథ్ తెలిపారు. ప్రభుత్వ పథకాలను అర్హులకు అందేలా చూడాలని ఆదేశించారని చెప్పారు. ఆయన వెంట జోగిపేట, పటాన్చెరు, సంగారెడ్డి డివిజన్ ల డిఈలు జి. శ్రీనివాసులు, భాస్కర్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యానికి పొగాకు హానికరం



నవతెలంగాణ-న్యాల్‌కల్

పొగాకు తయారీ వస్తువులు మనుషులు ఉపయోగించొద్దని.. అవి ఆరోగ్యానికి అత్యంత హానికరమని పొగాకు నియంత్రణ విభాగం జిల్లా సూపర్‌వైజర్ విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. పొగాకు నియంత్రణ దినోత్సవం సందర్భంగా సోమవారం న్యాల్‌కల్ ప్రభుత్వ ఆసుపత్రి, బస్టాండ్ పరిసరాల్లో, శివాజీచౌక్ వద్ద ప్రజలకు పొగాకు నియంత్రణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేస్తే రూ. 200 జరిమానా విధిస్తామన్నారు. పొగాకు వల్ల హైపర్ టెన్షన్, క్యాన్సర్, శ్వాసకోశ, గుండె సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నదన్నారు. విద్యాలయాల చుట్టూ ధూమపానం అమ్మినా జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియంత్రణ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి, సూపర్‌వైజర్ అరుణ, టిబి కోఆర్డినేటర్ వైశాలి, మంజుల, శివకుమార్, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఉమెన్ రైట్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షునిగా నర్సింలు



నవతెలంగాణ-జోగిపేట

ఉమెన్ రైట్స్ ఫెడరేషన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా తలారి నర్సింలు నియమితులయ్యారు. మహాసేన వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షులు కొంగర అనిల్‌కుమార్ మండల పరిధిలోని నేరేడుగుంట గ్రామానికి చెందిన తలారి నరసింహులును నియమిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నర్సింలు మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యత అప్పగించిన జాతీయ అధ్యక్షులు కొంగర అనిల్ కుమార్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఏమైనా సంఘటనలు జరిగితే వెంటనే ఉమెన్ రైట్స్ ఫెడరేషన్ స్పందిస్తుందని, ప్రజల కోసం నిరంతరం పనిచేస్తానన్నారు.



కన్నుల విందుగా కూచిపూడి నృత్యాలు

నవతెలంగాణ-సంగారెడ్డి

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా సుమన్ ఆర్ట్ థియేటర్స్ ఈవెంట్స్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో నాంపల్లి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ఇంద్రకరణ్ గ్రామానికి చెందిన కూచిపూడి నాట్యాచార్యులు అంజయ్య గౌడ్ నిర్వహిస్తున్న శృతిలయ కూచిపూడి ఆర్ట్ అకాడమీకి చెందిన పలువురు విద్యార్థుల కూచిపూడి బృంద నృత్య ప్రదర్శన, కూచిపూడి ఏక నృత్య ప్రదర్శనలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. ఆద్యాంతం కన్నుల పండుగ్గా సాగిన నృత్య ప్రదర్శనలు కూచిపూడి అభిమానుల కరతాళ ధ్వనులతో ఆడిటోరియం మారుమోగింది. అనంతరం ఈవెంట్ మేనేజ్‌మెంటు వారు నాట్యాచార్యులు అంజయ్యగౌడ్‌ను సత్కరించి శిష్యబృందానికి ప్రశంసాపత్రం, జ్ఞాపికలు అందజేశారు.



మదర్ థెరిస్సా 114వ జయంతి వేడుకలు

నవతెలంగాణ-జహీరాబాద్

పేద ప్రజల పెన్నిధి, మానవతావాది, నోబెల్ శాంతి పురస్కార, భారతరత్న కీర్తి పురస్కారం అందుకున్న మదర్ థెరిస్సా 114వ జయంతిని స్థానిక ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెస్పీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అబ్రహం మాదిగ మాట్లాడుతూ.. తన సేవా కార్యక్రమాల ద్వారా ఎందరో అభాగ్యుల జీవితాలకు వెలుగును ప్రసాదించిన మాతృమూర్తి మదర్ థెరిస్సా అని కొనియాడారు. తన సేవా కార్యక్రమాలు ఈనాటికి స్ఫూర్తిదాయ కమన్నారు. ఈ కార్యక్రమంలో ఏమ్మార్పీయిస్ నాయకులు జైరాజ్, జనార్దన్, కిట్టు, శ్యామ్ సుందర్, మోహన్, అజయ్, జాకబ్ పాల్గొన్నారు.



లబ్దిదారుడికి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

మండలంలోని తుర్కాపల్లి గ్రామానికి చెందిన జ్ఞానేశ్వర్‌కి రూ.15,500 సీఎంఆర్ఎఫ్ చెక్కును పీసీసీ సభ్యులు కే.శ్రీనివాస్ సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ... ప్రజలకు మెరుగైన వైద్యం ఉచితంగా అందించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ.5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దత్తు, శివ కుమార్, రఘు, కొండల్‌రెడ్డి, బక్షిరాం, ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా గుర్రం కృష్ణ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట కాంగ్రెస్ నాయకులు గుర్రం కృష్ణ జన్మదిన వేడుకలను సోమవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేయించి పలువురికి తినిపించారు. అనంతరం ఆయనను శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య, వైస్ చైర్మన్ ప్రవీణ్, కౌన్సిలర్ లు ఎస్. సురేందర్ గౌడ్, ఆకుల చిట్టిబాబు, డాకురి శంకర్, రంగ సురేష్, హరికృష్ణ గౌడ్,దుర్గేష్, చందర్, కో ఆప్షన్ సభ్యులు అల్లే శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాచన్న స్వామి ఆలయంలో రుద్రాభిషేకం, కుంకుమార్చన



నవతెలంగాణ-కోహిర్

మండలంలోని బడంపేట గ్రామంలో శ్రావణమాసం ఉత్సవాల్లో భాగంగా నాల్గో రోజైన సోమవారం ఉదయం స్వామివారికి ప్రాత:కాల రుద్రాభిషేకం అమ్మ వారికి కుంకుమార్చన నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కులు చెల్లించుకున్నారు. అభిషేకం, అన్నపూజ, ఆకుల పూజ, కంట్యం పూజ, సత్యనారాయణ వ్రతం, ఉమా మహేశ్వర వ్రతం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఉత్సవ విగ్రహాల దగ్గర బిల్వార్చన, కుంకుమార్చన నిర్వహిం చారు. కర్ణాటక, మహారాష్ట్రంతో పాటు మన రాష్ట్ర భక్తులు పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు

ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

జిల్లా వ్యాప్తంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. పలు గ్రామాల్లో ఊరేగింపు చేపట్టి.. కేరింతల మధ్య ఉట్టి కొట్టారు.

నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం, భారతి నగర్ డివిజన్ మరియు తెల్లాపూర్ మున్సిపాల్టీ పరిధిలో చేపట్టిన కృష్ణాష్టమి వేడుకల్లో పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి, కార్పొరేటర్లు పుష్ప, సింధు పాల్గొన్నారు. దశాబ్దాలుగా కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించడం పట్ల నిర్వాహకులను ఈ సందర్భంగా నాయకులు అభినందించారు. అనంతరం ఉత్సవ కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యే జీఎంఆర్ మరియు మాజీ ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి, కార్పొరేటర్‌లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, భక్తులు పాల్గొన్నారు. శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా వివిధ ప్రాంతాలలో భక్తులు పూజలు పునస్కారాలు కళా ప్రదర్శనను చేపట్టారు.

సంగారెడ్డి : సంగారెడ్డి పట్టణంలోని శ్రీ మురళీ కృష్ణ ఆలయంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహి ంచారు. ఈ వేడుకల్లో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొని కృష్ణుడికి పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించి, శ్రీకృష్ణుని విగ్రహాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల మధ్య ఐక్యత పెంచడానికి పండుగా దోహద పడుతుందన్నారు.ఈ వేడుకల్లో పాల్గొనడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో విజేందర్ రెడ్డి ,ఆర్ వెంకటేశ్వర్లు, శ్రవణ్ రెడ్డి, జలంధర్ ఆలే కమిటీ సభ్యులు మహిళలు భక్తులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

న్యాల్‌కల్ : మండల కేంద్రమైన న్యాల్‌కల్ , రేజింతల్ గ్రామాల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామంలోని వీధుల గుండా గొల్ల బిర్ల చప్పట్లతో ఊరేగింపు చేశారు. అనంతరం శ్రీకృష్ణ గొల్ల కురుమ సంఘం ఆధ్వర్యంలో మల్లన్న స్వామి మందిరంలో శ్రీకృష్ణుని చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. ముఖ్య చౌరస్తాల వద్ద శ్రీకృష్ణుని వేషధారణతో ఉట్టి కొట్టారు. ఈ వేడుకలో గొల్ల కురుమ సంఘం నాయకుడు గొల్ల భాస్కర్, స్థానిక జహీరాబాద్ రూరల్ సీఐ జక్కుల హనుమంతు పాల్గొని.. ప్రజలందరికీ శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు డప్పుర్ శివరాజ్ యాదవ్, మారుతి యాదవ్, ఓంకార్, అశోక్, నరసింహులు, దిగంబర్ యాదవ , జగనాథ్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.













జిన్నారం : మండల పరిధిలోని పలు గ్రామాల్లో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయాలు సందర్శించిన తర్వాత.. ఇండ్లల్లో చిన్నపిల్లలను కృష్ణుని, రాధా వేషధారణలో ప్రత్యేకంగా ముస్తాబు చేసి కార్యక్రమాలు చేపట్టారు. ప్రత్యేక కార్యక్రమాలు నృత్యాలు నిర్వహించారు.

పుల్కల్ : మండలంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా జరిపారు. చిన్నారులు పలు రకాల వేషధారణలతో ఆటపాటలతో కోలాటాలు వేశారు. కుల మతాలకతీతంగా వేడుకలు జరిపారు. చిన్నారుల నృత్యాలు అందరినీ అలరించాయి. పలు గ్రామాల్లో డప్పు వాయిద్యాలతో పెద్దఎత్తున బాణాసంచాలు కాలుస్తూ వీధుల్లో తిరుగుతూ.. ఉట్టి కొట్టారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా.. పుల్కల్ పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

మునిపల్లి : మండలంలోని పలు గ్రామాల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిపారు. మండలంలోని కంకోల్ శ్రీ వీరభద్ర విద్యాల యంలో విద్యార్థులు శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారులు శ్రీకృష్ణుని, సత్యభామ, గోపికల వేషధారణతో అందరిని ఆకట్టుకున్నారు. ఈ వేడుకల్లో విద్యార్థులు ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి జయంతి వేడుకలు



నవతెలంగాణ-గుమ్మడిదల

నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ సిహెచ్ విఠల్ రెడ్డి జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. దోమడుగు, గుమ్మడిదల మండల కేంద్రాల్లో ఉన్న విఠల్‌రెడ్డి విగ్రహాలకు చిలుముల వంశస్తులు సుహాసిని రెడ్డి, చిలుముల విమల, దోమడుగు బాల్ రెడ్డి, సీపీఐ విట్టల్‌రెడ్డి, శ్రేయోభిలాషులు, అభిమానులు పూలమాలలు వేసి 112వ జయంతి వేడుకలను ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా సువాసిని రెడ్డి మాట్లాడుతూ... మాజీ ఎమ్మెల్యే సిహెచ్ విట్టల్ రెడ్డి నియోజకవర్గ స్థాయిలో చేసిన అభివృద్ధి పనులను ఇప్పటివరకు మర్చిపోలేమని కొనియాడారు. దున్నే వానికే భూమి అని ఎందరో నిరుపేదలకు భూములు పంపిణీ చేసిన ఘనత కీర్తిశేషులు విఠల్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఆయన్ను ఆదర్శంగా తీసుకుని.. నియోజ కవర్గ అభివృద్ధికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతుసంఘం మాజీ అధ్యక్షులు గుమ్మడిదల, మాజీ సర్పంచ్ మంద బలరాంరెడ్డి, కుమ్మరి వెంకటేష్, చింతల పోచయ్య, చింతల దేవయ్య, భూమేష్, చాకలి వినోద్, రుస్తుంపేట సత్యనారాయణ, చిరంజీవి, వినోద్, చింతల లక్ష్మి, శోభ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవకే గార్డెన్ దొర జీవితం అంకితం

- ఎమ్మెల్యే మాణిక్‌రావు



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలో అల్లిపూర్ మెథడిస్ట్ చర్చి, ఎంఆర్హెచ్ఎస్ పాఠశాల స్థాపకుడు గార్డెన్ దొర తన జీవితాన్ని ప్రజాసేవకే అంకితం చేశాడని స్థానిక ఎమ్మెల్యే మాణిక్ రావు కొనియాడారు. గార్డెన్ దొర 32వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి సోమవారం రోజున ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యారంగా అభివృద్ధికి గార్డెన్ దొర కుటుంబం చేసిన కృషి మరువలేనిదన్నారు. పాఠశాలను స్థాపించి.. అందులో మౌలిక సదుపాయాలతో పాటు సైన్స్ పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు ల్యాబ్ వ్యవస్థను కూడా ఏర్పాటు చేశాడని కొనియాడారు. తమ శవాలను సైతం విక్రయించి వచ్చిన డబ్బులతో సైన్స్ ల్యాబోరేటరీ నిర్మించిన ఘనత వారికే దక్కుతుందన్నారు. అలాంటి మహాయోధులు నాడు ఏర్పాటు చేసిన ఆ పాఠశాలలో విద్యను అభ్యసించిన ఎందరో విద్యార్థులు నేడు దేశ విదేశాల్లో వివిధ రంగాల్లో రాణించగలుగుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులతో పాటు వివిధ సంఘాలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఓఆర్-2024 చట్టాన్ని స్వాగతిస్తున్నాం



నవతెలంగాణ-సంగారెడ్డి

ఆర్ఓఆర్ 2024 చట్టాన్ని స్వాగతిస్తున్నామని తెలంగాణ మంజీరా రైతు సమైక్య రాష్ట్ర అధ్యక్షులు తుమ్మలపల్లి పృథ్వీరాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్ఓఆర్ 2024 చట్టం అమలుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల రైతుల తరఫున స్వాగతిస్తున్నట్టు చెప్పారు. గత ప్రభుత్వం ధరణిని ఏర్పాటు చేసి చాలామంది రైతులకు నష్టం చేసిందన్నారు. ధరణి వల్ల రైతులు ఆర్డీఓ, తహసీల్దార్, కలెక్టరేట్, సీసీఎల్ ఆఫీసుల చుట్టూ తిరగాల్సి వచ్చిందన్నారు. చాలా అవకతవకలు జరిగి.. తమ భూవలు తమకు దక్కయనే ఆలోచనతో గుండెపోటు వచ్చి చాలా మంది రైతులు చనిపోయారన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులు ఇప్పటికీ వేల సంఖ్యలో ఉన్నాయని.. కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం ఆ తప్పిదాలను సరి చేయించి రైతులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కొత్త చట్టాన్ని ఏర్పాటు చేసి రైతులకు ఎక్కడ ఇబ్బంది రాకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు రవీందర్,మహేష్, శ్రీరాములు, శ్రీశైలం, బాబురావు పాల్గొన్నారు.

కేతికిలో శ్రావణమాస శోభ

- తెల్లవారుజామునుండే భక్తుల పూజలు



నవతెలంగాణ-ఝరాసంగం

దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయంలో సోమవారం భక్తులతో శ్రావణ మాస శోభ సంతరిం చుకుంది. ఉదయం తెల్లవారుజాము నుంచి స్వామివారికి ఆలయ అర్చకులు అభిషేకం, మహా మంగళహారతి, కుంకుమార్చన వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక మహారాష్ట్ర నుంచిభక్తులు ఆలయానికి చేరుకొని స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ అధికారులు పేర్కొన్నారు. ఆలయ ఆవరణలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

ఘనంగా కొరివి కృష్ణ జయంతి



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

ముదిరాజ్ యువసేన ఆధ్వర్యంలో కొరివి కృష్ణ జయంతి ఉత్సవాలను సోమవారం నారాయణఖేడ్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. మంగల్పేటలోని ఆయన విగ్రహం వద్ద సంఘం నాయకులు జెండావిష్కరణ చేసి.. కొరివి కృష్ణ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం పలువురు సంఘం నాయకులు మాట్లాడుతూ.. ముదిరాజ్ లు అన్నిరంగాల్లో రాణించాలని, రాజకీయంగా ఆర్థికంగా ఉద్యోగ పరంగా అన్ని రంగాలు ముందుండాలన్నారు. ముదిరాజుల అభ్యున్నతికి కొరివి ఎంతగానో పాటుపడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ సంఘం నాయకులు, అల్కారి సత్యనారాయణ, బొటి శంకర్ ,మాసని కృష్ణ, సాయిల్ పటేల్, గుండు మోహన్, నాగారం శ్రీనివాస్ , గుండు హను మాన్లు, మేకల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వరకు రోడ్డు పనులు



నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట బైపాస్ రోడ్ నుంచి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వరకు కనెక్టింగ్ రోడ్ పనులను చేపడుతున్నట్టు అందోల్ జోగిపేట మున్సిపల్ 1వ వార్డు కౌన్సిలర్ డాకూర్ శివ శంకర్, మాజీ ఎంపిటిసి డాకూరి వెంకటేశంలు తెలిపారు. జోగిపేట మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాకూరి గాలయ్య 33వ వర్ధంతి సందర్భంగా డాకూరి గాలయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో రోడ్డు పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రజలు రోడ్డు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని, వారి బాధలు తీర్చేందుకే రోడ్డు పనులు చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డాకూరి గాలయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ గూడెం మల్లయ్య, వైస్ చైర్మన్ ప్రవీణ్, కౌన్సిలర్ లు ఎస్, సురేందర్ గౌడ్, ఆకుల చిట్టిబాబు, రంగ సురేష్, హరికృష్ణ గౌడ్,దుర్గేష్, చందర్, కోప్షన్ సభ్యులు అల్లే శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల ప్రవీణ్, చిట్యాల మధు, శరత్ బాబు, గుర్రం కృష్ణ, శేఖర్, శివకుమార్, సందీప్, యాదగిరి, మురళి, నాగరాజ్,అరుణ్, నందు, కుమార్, శంకర్ అన్న యువసేన, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ నిరుపేదలకు ఓ వరం..



నవతెలంగాణ-పుల్కల్

సీఎం రిలీఫ్‌ఫండ్ నిరుపేదలకు ఓ వరం లాంటిందని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు దుర్గారెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూ.22 లక్షల68 వేల500ను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదలకు వైద్య ఖర్చులు భారం కావొద్దనే ఉద్దేశంతో సీఎం రిలీఫ్‌ఫండ్ కింద ప్రభుత్వం సాయం అందిస్తున్నదన్నారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తన సొంత మండలమైన పుల్కల్‌ను అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షులు దుర్గారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామ్ చంద్రారెడ్డి, లక్ష్మారెడ్డి, బోయిని శ్రీనివాస్, మాజీ సర్పంచ్ శ్రావణ్ కుమార్, మన్నే విట్టల్, బెస్త ప్రశాంత్, భాస్కర్, మల్లారెడ్డి, మ్యాతరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కృష్ణాష్టమి వేడుకల్లో అన్నాచెల్లెలి సందడి



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను మున్సిపల్ ప్రజలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఆలయాల్లో నివాసాల్లో ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించి చిన్నారులను గోపిక కృష్ణుల అలంకారంతో ముస్తాబు చేసి సంబరపడ్డారు. పట్టణానికి చెందిన రేహాన్స్ రెడ్డి, హితిక్షా అన్నాచెల్లెలు గోపిక-కృష్ణుల వేషధారణలో అందర్నీ ఆకట్టుకున్నారు. ఆటపాటలతో సందడి చేస్తూ అబ్బురపరిచారు.

ఫోటోగ్రఫీ సభ్యత్వం తీసుకొని ఐడి పొందండి





నవతెలంగాణ-సంగారెడ్డి

ఫోటోగ్రఫీ సభ్యత్వం తీసుకొని ఐడి పొందాలని ఫోటోగ్రాఫర్స్ జిల్లా అధ్యక్షులు సుప్పల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు బాలాజీ సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రతీ ఒక్క ఫోటోగ్రాఫర్ మండల/ జిల్లా /రాష్ట్ర స్థాయిలో ఫోటోగ్రఫీ సభ్యత్వం తీసుకొని, ఐడి కార్డు పొందాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఫోటోగ్రాఫర్లమని కస్టమర్ వద్దకు వెళ్లి, వారి నుండి పెండ్లిలు, రకరకాల ప్రోగ్రాములు ఒప్పు కొని, వారికి సరియైన ఫోటోలు తీయక, డెలివరీ చేయక చాలా సమస్యలు సృష్టిస్తున్నారన్నారు. ఫోటోగ్రాఫర్లపై కస్టమర్స్ నుంచి మండల/జిల్లాకు దృష్టికి చాలా సమస్యలు వస్తున్నాయన్నారు. తీరా ఆరా తీస్తే ఆ ఫోటోగ్రాఫర్ ఏ సంఘంలో కూడా సభ్యత్వం తీసుకోకుండా ఉండి కస్టమర్స్‌కి ఫోటోలు, వీడియోలు తక్కువ ధరలు తీసి.. సరైన సమయంలో డెలివరీ చేయటం లేదన్నారు. కావున జిల్లాలోని కస్టమర్స్.. గుర్తింపు కలిగియున్న ఫోటోగ్రాఫర్లకు మాత్రమే ఆర్డర్లు ఇవ్వాలని.. తద్వారా ఫోటోలు, వీడియోలు నాణ్యంగా సరైన సమయంలో అందుతాయన్నారు. ఏదైనా సమస్య వచ్చినప్పుడు స్థానిక యూనియన్లకు ఫిర్యాదు చేస్తే.. అక్కడే పరిష్కరిస్తామన్నారు. ఫోటోగ్రాఫర్లు స్థానిక సంఘాల్లో సభ్యత్వం తీసుకొని, కస్టమర్లకు సేవలు అందించాలని విజ్ఞప్తి చేశారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పరిధిలోని ఆదర్శనగర్‌లో పడకండి వెంకటేశం ఎంపీటీసీ, న్యాల్కల్ ఇంటిలో టెంట్‌హౌస్ పై పేకాట ఆడుతున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు పట్టణ ఎస్సై కాశీనాథ్ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. కాగా 8 మంది పేకాట ఆడుతుండగా అరెస్ట్ చేసి వారి వద్ద రూ.60,340నగదు.. 7స్మార్ట్ మొబైల్ ఫోన్స్ , రెండు కార్లను జప్తు చేశారు.

అంగన్వాడీ, పాఠశాలలకు కార్పెట్లు బహుకరణ



నవతెలంగాణ-కౌడిపల్లి

అంగన్వాడి కేంద్రాలకు, పాఠశాలలకు కార్పెట్లు, జంబుఖానాలు, మహమ్మద్ నగర్ మాజీ సర్పంచ్ బాన్సువాడ మహిపాల్ రెడ్డి తన తండ్రి కిషన్ రెడ్డి జ్ఞాపకార్థం సోమవారం పంపిణీ చేశారు. ఆరు అంగన్వాడీ కేంద్రాలకు కార్పెట్లు పంపిణీ చేశారు. మహమ్మద్ నగర్ గ్రామపం చాయతీ, కమ్యూనిటీ హాల్‌లకు కార్పెట్లు, మహమ్మద్ నగర్ ప్రాథమిక పాఠశాల, కన్నారం జిల్లా పరిషత్ పాఠశాలలకు జంబుఖానాలు పంపిణీ చేశారు. సొంత గ్రామానికి తన వంతు సహాయంగా అందజేసినట్లు తెలిపారు. మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామం అభివృద్ధే లక్ష్యంగా తన సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కారోబార్ వెంకటేశం, సత్యనారాయణ గౌడ్, రమేష్, భూపాల్ రెడ్డి, నర్సింలు, అంగన్వాడీ టీచర్లు ఉన్నారు.


రిటైర్డ్ ప్రిన్సిపాల్ బీసా హేమరాజ్ అకాల మృతి

నవ తెలంగాణ-మెదక్ రూరల్



స్థానిక మెదక్ సీ.ఎస్.ఐ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ బీసా హేమ రాజ్ గత సంవత్సరం నుంచి డయాలసిస్ వ్యాధితో పడుతూ సోమవారం ఉదయం ఐదున్నర గంటలకు తుది శ్వాస విడిచాడు. పూర్వ ఛాత్రోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, మిత్రులు, చర్చి బిషప్‌లు, పార్థివ దేహానికి శ్రద్ధాంజలి ఘటించి, అతనితో పంచుకున్న గత స్మృతులను స్మరించుకుంటూ అంతిమ సంస్కారాలు పూర్తి చేశారు.

కొప్పల్ ఉమా సంగమేశ్వర స్వామి పూజలు



నవతెలంగాణ-పెద్దశంకరంపేట్

శ్రావణమాసం చివరి సోమవారం పురస్కరించుకొని పెద్ద శంకరంపేట మండల పరిధిలోని కొప్పల్ ఉమా సంగమేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం అధిక సంఖ్యలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సమీప కోనేటిలో పవిత్ర స్నానాలు ఆచరించి. వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చారణలతో స్వామి వారికి అభిషేకాలు, అన్నపూజ, ఆకుల పూజ, తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఉపాధ్యాయుల మధ్య ఘనంగా నిర్వహించారు. సోమవారం మ ండల పరిధిలోని సర్దన జిల్లా పరిషత్ హై స్కూల్‌లో 1998-99 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు తమ 25వ సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో సిల్వర్ జూబ్లీ వేడుకలు చేసుకున్నారు. సర్దన గ్రామంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆంజనేయులు యాదవ్, రమేష్, ప్రభాకర్, లక్ష్మణ్, జ్యోత్స్న, విద్యార్థుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల బీమాను తొందరగా అమలు చేయాలి



నవతెలంగాణ-తూప్రాన్

మత్స్యకారుల బీమాను తొందరగా అమలు చేయాలని జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్లు మత్స్యశాఖ సహకార సంఘం చైర్మన్ మెట్టు సాయికుమార్‌ను కోరారు. మెదక్ ఎఫ్డిఓ ఆఫీస్‌లో మత్స్యశాఖ సహకార సంఘం చైర్మన్ మెట్టు సాయికుమార్‌కు జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్స్ గడప దేవేందర్ స్వాగతం పలికి శాలువాతో సత్కరించినారు. జిల్లా మత్స్యశాఖ కార్యవర్గ సభ్యులకు భవన నిర్మాణ పనులు చేపట్టాలని కోరగా, చైర్మన్ సానుకూలంగా స్పందించి వెంటనే నిర్మాణ పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ డైరెక్టర్స్ అంజయ్య కృష్ణ, భాగ్యస్వామి, శ్రీనివాస్, డిస్టిక్ ఎఫ్డిఓ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

గౌడ కుల హక్కుల పరిరక్షణ సమితి

- జిల్లా అధ్యక్షులుగా సాయితేజ గౌడ్



నవ తెలంగాణ-సిద్దిపేట

గౌడ కుల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులుగా గర్రెపల్లి సాయితేజ గౌడ్ నియామకం అయ్యారు. ఈ మేరకు జాతీయ అధ్యక్షులు నక్క కృష్ణగౌడ్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రేనుట్ల మల్లేశ్ గౌడ్ గర్రెపల్లి సాయితేజ గౌడ్ (వింజపల్లి)ని సిద్దిపేట జిల్లా అధ్యక్షునిగా నియమిస్తూ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ కుల హక్కుల సాధనలో భాగంగా జరిగే ఏ పోరాటంలోనైనా ముందుంటానన్నారు. ఈ కార్యకమంలో జాతీయ ప్రచార కమిటీ కార్యదర్శి కొన్నే సతీశ్ గౌడ్, బూరుగుపల్లి గౌడ్ సంఘం అధ్యక్షులు మెరుగు శ్రీనివాస్ గౌడ్, జోంగొని రాంచంద్రం గౌడ్, మెరుగు శేఖర్ గౌడ్, మస్తాన్ సిద్ద గౌడ్, జోంగొని రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో వినాయక మండపం



నవ తెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ మండలం అహ్మదిపూర్ గ్రామంలో ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో వినాయక మండపం షెడ్డు కోసం సోమవారం ఉదయం నిర్మాణ పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు కార్యదర్శి ట్రెజర్ తోటా సంతోష్ కుమార్,కోత్త పల్లి బాల్ గౌడ్,కోత్త పల్లి, బాల్ రాజు గౌడ్, బోర్రన కనుక రాజ్ గౌడ్,బోర్రన, పురుషోత్తం గౌడ్ బోర్రన భాస్కర్ గౌడ్,, కోత్త పల్లి వేంకట్, గౌడ్, కోత్త పల్లి, శివ గౌడ్ , కొత్తపల్లి సందీప్ గౌడ్, జాలిగామ, దినేష్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆకర్షించే అంగన్‌వాడి సెంటర్

- గోడలకు అందమైన పెయింటింగ్స్
- మాజీ సర్పంచ్ సహకారం మరువలేనిది

నవతెలంగాణ-కౌడిపల్లి

ఎప్పుడెప్పుడు వెళ్లాలా అనిపించే అంగన్వాడి సెంటర్‌కు చిన్నపిల్లలు ప్రతి రోజు ఎదురుచూస్తుంటారు. అంతగా ఆకర్షించే అంగన్వాడి సెంటర్ కౌడిపల్లి మండలంలోని మహమ్మద్ నగర్ గ్రామంలో ఉన్నది. కౌడిపల్లి మండలంలో కౌడిపల్లి సెక్టార్ 28 అంగన్వాడి సెంటర్లు ఉండగా రైలాపూర్ సెక్టర్‌లో 29 అంగన్వాడి సెంటర్లు ఉన్నాయి. అందులో ప్రత్యేకంగా రంగురంగుల అంగన్వాడి సెంటర్ మహ్మద్ నగర్ గ్రామంలో ఉంది. మహ్మద్ నగర్ గ్రామంలో దాదాపు 3000 నుంచి 40 వేల జనాభా ఉంటుంది. అందులో





మహమ్మద్ నగర్‌లో ఒక అంగన్వాడి సెంటర్, కన్నారంలో ఒక అంగన్వాడి సెంటర్ ఉంది. మహమ్మద్ నగర్ గ్రామంలో ఉన్న అంగన్వాడి సెంటర్లో 22 మంది పిల్లలు హాజరవుతారు. శిథిలావస్థలో ఉన్న అంగన్వాడి సెంటర్‌ను గ్రామ మాజీ సర్పంచ్ బాన్సువాడ దివ్య మహిపాల్ రెడ్డి వాళ్ళ నాన్న బాన్సువాడ కిషన్ రెడ్డి జ్ఞాపకార్థం అంగన్వాడి సెంటర్‌ను తీర్చిదిద్దారు. పిల్లలను ఆకర్షించే విధంగా గోడలపై రంగురంగులతో ఆరోగ్య సూత్రాలు చిన్నపిల్లలు ఉదయం లేచినప్పటి నుంచి ఏమేమి చేయాలో బొమ్మల ద్వారా గోడలపై ఆయన సొంత డబ్బులతో పేయింటింగ్ వేయించారు. గోడలపై పసిపాపకు పాలిచ్చే తల్లి, చెట్టు ఆకారంలో వారంలో వచ్చే వారాల, ఆరోగ్య లక్ష్మీ ద్వారా అందిస్తున్న భోజనం మెనూ పిల్లలకు అర్థమయ్యే రీతిలో బొమ్మలను పెయింటింగ్ వేయించారు. ఈ బొమ్మలు పిల్లలను ఎంతగానో ఆకర్షించే విధంగా ఉన్నాయని తల్లిదండ్రులు తెలిపారు. సొంత డబ్బులతో ఇలా చేయడాన్ని గ్రామస్తులు అభినందిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో అంగన్వాడి సెంటర్లకు స్థలాలు లేక కిరాయి సెంటర్లో ఉంటున్నారు.



మాజీ సర్పంచ్ దివ్య మహిపాల్ రెడ్డి సేవలు అభినందనీయం

అంగన్‌వాగడి కార్యకర్త నిర్మల



గ్రామ మాజీ సర్పంచ్ దివ్య మహిపాల్ రెడ్డి సేవలు అభినందనీయంగా ఉన్నా యని అంగన్వాడి కార్యకర్త నిర్మల పేర్కొన్నారు. తాను గత రెండు సంవత్సరాల క్రితం అంగన్‌వాడీలో ఉద్యో గంలో చేరానని, ఆ నాటి నుంచి గ్రామ సర్పంచ్ శిథిలావస్థలో అంగన్వాడి సెంటర్‌ను తన సొంత డబ్బులను ఖర్చు చేసి బాగు చేయించారు. ఎలాంటి



సాయం అయినా చేసే మాజీ సర్పంచ్ దివ్య మహిపాల్ రెడ్డిలను ఎప్పటికీ మరువలేము.

చేసిన సేవలే గుర్తుంటాయి

గ్రామ మాజీ సర్పంచ్ దివ్య మహిపాల్ రెడ్డి



రాజకీయంలో గ్రామానికి ఎంత అభివృద్ధి చేసినా తక్కువేనని,ం గ్రామానికి చేసిన సేవలే తమకు గుర్తింపును ఇస్తాయని గ్రామ మాజీ సర్పంచ్ దివ్య మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా మహ్మద్ నగర్ గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు తమ వంతు కృషి చేశామని వారు తెలిపారు. మహ్మద్ నగర్ గ్రామ ప్రజలు తమకు సేవ చేసే అదృష్టాన్ని ఇచ్చారని తెలిపారు. మున్ముందు కూడా సేవా కార్యక్రమంలో ముందు ఉండేటట్లు చూస్తానని తెలిపారు.

ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

నవ తెలంగాణ-మెదక్ టౌన్

మెదక్ జిల్లా కేంద్రంలో సోమవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. వివిధ పాఠశాలల విద్యార్థులు గోపిక, కృష్ణుల వేషాలు వేసి, శోభా యాత్ర నిర్వహించారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా జిల్లా కేంద్రంలోని సరస్వతి కాన్వెంట్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలల్లోనే కృష్ణుని వేషధారణతో గోపికల వేషధారణలతో అలంకరించారు.



నవతెలంగాణ -పాపన్నపేట

పాపన్నపేట మండలం నార్సింగి శ్రీ సాయి స్కూల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఇందులో భాగంగా చిన్నారులు వేసిన బాలకృష్ణుడు, గోపికలు, రాధ, రుక్మిణి, సత్యభామ, యశోద వంటి వేషధారణలు అందరిని ఆకట్టుకున్నాయి. అనంతరం పాఠశాల ఆవరణలో సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. బ్రేక్ డ్యాన్సులు, ఆటపాటలు, జూనియర్ డాక్టర్‌పై జరిగిన ఘటనను ఉద్దేశించి చిన్నారులు చేసిన ప్రోగ్రాం అందరిని మైమరిపించింది. చిన్నారులు వేషధారణలతో అందరిని అలరించారు. అలాగే ఉట్టు కొట్టే కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు పాపన్నపేట, టేక్మాల్ మండలాల నుంచి విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ కృష్ణాష్టమి విశిష్టతను, కృష్ణుని జన్మ వత్తాంతం, బాల్యం నుంచి కంస వధ తదితర అంశాలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యజమాన్యం భాస్కర్, నరేష్, మహేష్, శివ, ఉపాధ్యాయులు వినోద్, రమేష్, వివేక్, శ్రావణి, సమీనా, శ్రీలత, సింధూర, రాజ్యలక్ష్మి, వందన, పూజిత, ప్రియాంక, చైతన్య తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-పాపన్నపేట

పాపన్నపేట మండలం నాగ్సన్ పల్లి గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మురళీకృష్ణ దేవాలయం వద్ద ఉదయం నుంచి అర్చకులు ప్రత్యేక పూజలు చేపట్టారు అనంతరం గ్రామస్తులు ఉత్సవ విగ్రహాన్ని గ్రామంలో గల వీధుల్లో ఊరేగింపుగా తీసుకువెళ్లి తిరిగి ఆలయానికి తీసుకురావడం జరిగింది. మురళీకృష్ణ భక్త బృందం అన్నదాన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో అర్చకులు శ్యాం సుందర్ శర్మ,రామ్ శర్మ, రాజశేఖర్ శర్మ,రామ్ శర్మ, నరసింహులు గుప్తా, ఇంద్రసేనారెడ్డి, యాబన్న గుప్తా, సాయిబాబా, మహేందర్, విష్ణువర్ధన్ రెడ్డి, కర్నల రాజు, బొమ్మ ప్రసాద్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

శ్రీ కృష్ణాష్టమిని పురస్కరించుకొని సోమవారం పెద్ద శంకరంపేటలోని శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో, సంస్కార్ విద్యాలయంలో భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా కృష్ణాష్టమి వేడుకలను కనుల పండుగగా నిర్వహించారు. పలువురు చిన్నారులు చిన్ని కృష్ణుడు వేషధారణ వేయగా విద్యార్థినిలు గోపికల వేషధారణలో కోలాటాలు ఆడుతూ పాటలు పాడుతూ పెద్దల సమక్షంలో ఉట్టిని కొట్టించారు. సంస్కార్ విద్యాలయంలో చిన్నారులను శ్రీకృష్ణ తులాభారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, నాయకులు దాది గంగాధర్, క్రాంతి లాల్, సుభాష్ గౌడ్, రాజేందర్ గౌడ్, రాజన్ గౌడ్, రమేష్, కందుకూరి రవీందర్, కృష్ణమూర్తి, ప్రధానాచార్యులు వీరప్ప, సీతారామారావు, నతీష్ గౌడ్, విద్యార్థులు తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తూప్రాన్

శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని తూప్రాన్ పట్టణ కేంద్రంలోనీ విద్యానగర్ కాలనీ, ఆర్డీవో కార్యాలయం కాలనీలో వేడుకలను ఘనంగా సోమవారం రోజున నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో చిన్నారులకు రాధా, కృష్ణుడి వేషధారణలతో అందరిని ఆకట్టుకున్నారు, కృష్ణుడు, రాధా వేషధారణ నృత్యాలు అందరిని ఆకర్షించాయి అనంతరం చిన్నారులచే ఉట్టి కొట్టి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీలోని పలువురు చిన్నరులు చిట్టి, నిశ్చయ్, విహాన్ష్ దీక్షిత, సాక్షిత, రుద్రన్ష్ శ్రీయాన్ని పాల్గొన్నారు.















మున్సిపల్‌లో గ్రామాలను విలీనం చేయవద్దు

- గజ్వేల్ రూరల్, మల్లన్న సాగర్ మండలాలుగా ఏర్పాటు చేయండి
- మెదక్ ఎమ్మెల్సీకి వినతిపత్రం అందించిన మాజీ సర్పంచులు


నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ఉన్న మల్లన్న సాగర్ కాలనీలో గ్రామపంచాయతీ ఉండాలని ప్రజలు కొందరు అంటుండగా మరికొందరు మున్సిపల్‌లో విలీనం చేయాలని వాదిస్తున్నారు. ఇంకొందరు గజ్వేల్ రూరల్ మండలం లేదా మల్లన్న సాగర్ మండలాలుగా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. తమ గ్రామాలను గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో విలీనం చేయలేమని ఇప్పటికే గ్రామాలు, వ్యవసాయ భూములు, బంధుత్వాలు, గ్రామాల సాంప్రదాయం, మానవ సంబంధాలు కోల్పోయి రోడ్డున పడ్డామని మున్సిపల్ లో విలీనం చేస్తే మరింత భారం అవుతుందని గజ్వేల్ పట్టణంలో ఉన్న మల్లన్న సాగర్ పరిధిలోని ఆర్అండ్ఆర్ కాలనీ ప్రజలు అభిప్రాయాలను తమ గ్రామాలన్నీ ఒక మండలం ఏర్పాటుచేసి అందులో గ్రామపంచాయతీ కొనసాగించాలని అవసరమైతే గజ్వేల్ అర్బన్ మండలాన్ని ఏర్పాటు చేయాలని లేదా మల్లన్న సాగర్ పేరిట కొత్త మండలం ఏర్పాటు చేయాలని వారు చెప్పుకొచ్చారు. ఇటీవల మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డికి కలిసి వినతిపత్రం అందించారు.

గ్రామ పంచాయతీలుగా కొనసాగించాలని మాజీ సర్పంచులు వినతి పత్రాలు

తమకు రావలసిన బెనిఫిట్స్ ఇంకా పూర్తి స్థాయిలో రాలేదని తాము గ్రామాలు ముంపునకు గురవుతున్న సమయంలోనే తమ గ్రామాలను గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో విలీనం చేయకూడదని పదేళ్లపాటు గ్రామపంచాయతీలుగా కొనసాగించాలని అప్పటి అధికారుల దృష్టికి తీసుకుపోగా సానుకూలంగా స్పందించినట్లు గుర్తు చేశారు. అంతే కాకుండా గత తెలంగాణ ప్రభుత్వంలో మంత్రులకు అందించినట్లు వారు చెప్పారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగా తమకు వచ్చే బెనిఫిట్స్ ఇవ్వాలని మల్లన్న సాగర్ పరిధిలోని ఉన్న గ్రామ పంచాయతీలను యధా విధంగా కొనసాగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన ప్రజా పాలన, ప్రజా దర్బార్లో వినత్పత్రాల అందించినట్లు వారు గుర్తు చేశారు. గతంలోనే ఉన్నంత అధికారులకు వినతి పత్రాలు అందించామని తెలిపారు. చాలామంది నిర్వాసితులకు ప్యాకేజీలు బెనిఫిట్స్ ఇంకా అందలేదని ఇంకా కొందరికి ప్లాట్లు కేటాయించాలని నిర్వాసితులు అభిప్రాయాలు పూర్తిస్థాయిలో సమస్యలు పరిష్కారం అయ్యేవరకు గ్రామపంచాయతీ లుగా కొనసాగుతామని చెప్పుకొచ్చారు. గతంలో కలెక్టర్ గా పని చేసిన వెంకట్రామిరెడ్డి కూడా గతంలోని గ్రామాలు ఖాళీ చేసి ముందు ఈ





విషయాన్ని ఆయనకు చెప్పుకొచ్చామన్నారు. దీనికి ఆయన గతంలోనే గ్రామాల ప్రజల అభిప్రాయానికి కట్టుబడి ఉంటామని హామీ ఇచ్చినట్లు గ్రామస్తులు గుర్తు చేశారు. ప్రస్తుతం గజ్వేల్ పట్టణంలో ఆర్ అండ్ ఆర్ కాలనీలో అనేక సమస్యలు ఉన్నాయని. మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో ఏర్పాటు కాలేదు అన్నారు. చాలా గ్రామాల్లో స్మశాన వాటికలు కూడా నిర్మించలేదన్నారు. ఒకే స్మశాన వాటిక ఉండటం వల్ల అది ఇండ్ల మధ్య ఉందని గ్రామస్తులు చెప్తున్నారు. ఇదిలా ఉండగా ప్రభుత్వ నిర్ణయం కోసం మల్లన్న సాగర్ నిర్వాసితులు ఎదురుచూస్తున్నారు.

గ్రామా పంచాయతీలుగానే కొనసాగించాలని.

మల్లన్న సాగర్ పరిధిలోని ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఉన్న ఏటిగడ్డ కిష్టాపూర్ గ్రామ పంచాయతీ గానే కొనసాగుతామని గ్రామస్తులు చెప్పుకొస్తున్నారు. పదేళ్లపాటు గ్రామపంచాయతీగా కొనసాగించాలని కోరినట్లు వహించారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌లో విలీనం చేస్తే నష్టపోతామని ప్రజలు అంటున్నారు. మిడి మానేరు నిర్మాణం జరిగినప్పుడు గ్రామాలు పోయినప్పుడు తిరిగి గ్రామపంచాయతీలుగా ఉంచినట్లు గ్రామస్తులు గుర్తు చేస్తున్నారు. వేములవాడ పరిధిలో గ్రామాలను తీసుకపోయినప్పటికీ యధా విధంగా గ్రామపంచాయతీలను కొనసాగించినట్లు చెప్తున్నారు. గ్రామంలో 3500 జనాభా ఉండగా 29 వందల ఓట్లు ఉన్నాయి. అదేవిధంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ లో విలీనం అవసరం లేదని గ్రామపంచాయతీ కొనసాగుతామని లక్ష్మాపూర్ గ్రామస్తులు అంటున్నారు. గజ్వేల్ అర్బన్ మండలంలో ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.. గ్రామంలో అనేక సమస్యలు ఉన్నాయని అవి అన్ని పరిష్కారం కావాలంటే కొన్ని దశాబ్దాలుగా గ్రామపంచాయతీ ఉండాలని కోరారు. గ్రామంలో మొత్తం 700 జనాభా ఉండగా 600 ఓట్లు ఉన్నాయి. పల్లె పహాడ్ గ్రామపంచాయతీని గజ్వేల్‌లో విలీనం చేస్తే తమకు వచ్చే ప్యాకేజీలు, బెనిఫిట్స్ వచ్చే అవకాశం లేదన్నారు. మరికొంత కాలం గ్రామపంచాయతీలుగా ఉండాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. గ్రామంలో 3200 జనాభా ఉండగా సుమారు 1960 ఓట్లు ఉన్నాయని గ్రామస్తులు తెలిపారు. వేముల గట్టు గ్రామంలో ఐదు వేల జనాభా ఉందని 3వేలకు పైగా ఓట్లు ఉన్నాయి. ఇప్పట్లో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ లో విలీనం అవసరం లేదని గ్రామపంచాయతీగా కొనసాగుతామని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు. గజ్వేల్ అర్బన్ మండలం ఏర్పాటు చేయాలని కోరారు. గ్రామపంచాయతీలుగా ఉంటేనే స్థానిక సమస్యలు పరిష్కారమవుతాయని మున్సిపాలిటీలో విలీనం చేస్తే పన్నుల భారం మోయలేమన్నారు. గ్రామపంచాయతీలుగా ఉండాలని ప్రజా దర్బార్ లో కూడా వినతి పత్రాలు ఇచ్చినట్లు గుర్తు చేశారు. 10ఏళ్ల పాటు గ్రామ పంచాయతీలు ఉండాలని ప్రజలు బావిస్తున్నారు. ఎర్రవల్లి గ్రామపంచాయతీగానే కొనసాగుతామని గతంలోనే ఉన్నంత అధికారుల దృష్టికి తీసుకుపోయామని ప్రజలు అంటున్నారు. గ్రామంలో 5000 జనాభా ఉందని మూడు వేల మంది ఓటర్లు ఉన్నారని చెప్పారు. నిర్వాసితులను నష్టాల్లో ఉన్నామని గజ్వేల్ మున్సిపల్ లో విలీనం అయితే మరిన్ని సమస్యలు వస్తాయని అన్నారు. బ్రాహ్మణ బంజేరుపల్లి గ్రామంలో 2000 జనాభా ఉందని 900 ఓట్లు ఉన్నట్లు చెప్పారు. పదేళ్లపాటు గ్రామపంచాయతీలో కొనసాగాలని గతంలోని అధికారులు తెలిపినట్లు సమాచారం. ప్రభుత్వం పూర్తిస్థాయిలో తమకు న్యాయం చేయాలని నిర్వాసితులు కోరారు. తమ గ్రామాలన్నీ కలిపి నూతన మండలం ఏర్పాటు చేస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. సింగారం గ్రామపంచాయతీ గ్రామంలో 2000 జనాభా ఉందని 800 పైగా ఓట్లు ఉన్నాయని . గ్రామపంచాయతీ ఉండాలని ప్రజలు చెప్పారు. గ్రామం అనేక సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించాలని కోరారు. మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని కోరారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ లో విలీనం చేస్తే ఇంటి ట్యాక్సీలు, ఇతర భారం పడుతుందని ప్రజలు అభిప్రాయపడ్డారు. స్థానికంగా గ్రామపంచాయతీ ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయని అభిప్రాయపడ్డారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
సిద్దిపేట
మంగళవారం | 27 ఆగస్టు 2024 | www.navatelangana.com

సీసీఆర్టీ వర్క్ షాప్ కార్యక్రమానికి ఆంగ్ల ఉపాధ్యాయుడు రాజమల్లు



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

అస్సాం రాష్ట్రంలోని గౌహతిలో జరిగే సీసీఆర్టీ వర్క్ షాపు కార్యక్రమానికి హుస్నాబాద్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న పంజా రాజమల్లు హాజరవుతున్నట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. చారిత్రక, సాంస్కృతిక వారసత్వ సంరక్షణలో పాఠశాలల పాత్ర" అనే అంశంపై కేంద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో న్యూఢిల్లీ వారి సౌజన్యంతో గౌహతిలో వర్క్ షాపు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ నెల 27 నుంచి సెప్టెంబర్ 5వ తేదీ వరకు పది రోజులపాటు నిర్వహిస్తారని తెలిపారు. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల నుంచి హాజరవుతున్న ప్రభుత్వ ఉపాధ్యాయులతో పాటు పంజా రాజమల్లు గౌహతి వర్క్ షాప్‌కు ఎంపికైనందుకు ఎస్‌సీఈఆర్‌టీ (స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్) హైదరాబాద్, తెలంగాణ డైరెక్టర్ గాజుల రమేష్, జిల్లా విద్యాధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి, సెక్టోరల్ ఆఫీసర్ బేతి భాస్కర్, హుస్నాబాద్ మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండ్లె వాసుదేవరెడ్డి, ఉపాధ్యాయ బృందం తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

వాల్మీకి స్కాంపై విచారణ జరిపించాలి

- నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రావణ్



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

వాల్మీకి స్కామ్‌లో విచారణ జరిపించి నిధుల మళ్లింపు వ్యవహారంలో తెలంగాణకు న్యాయం జరిగేలా చూడాలని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెమ్మసారం శ్రావణ్ అన్నారు. సోమవారం సిద్దిపేటలో ఆయన మాట్లాడుతూ వాల్మీకి స్కామును పక్కదో పట్టించడానికి హైడ్రా పేరిట కొత్త వివాదాన్ని తెర లేపారని అన్నారు. కర్ణాటకలో జరిగిన స్కాం లో తెలంగాణ కాంగ్రెస్ నాయకుల పాత్ర కీలకంగా ఉందని ఆరోపించారు. వాల్మీకి స్కాంపై మీడియాలో చర్చలు జరగకుండా నాయకులు ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా పూర్తి విచారణ జరిపి తెలంగాణకు న్యాయం జరిగేలా చూడాలని అన్నారు.

నేడు విద్యుత్ వినియోగదారుల సమస్యలపై గ్రీవెన్స్ డే

నవతెలంగాణ-సిద్దిపేట

విద్యుత్ వినియోగదారుల సమస్యలపై సిద్దిపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదురుగా ఉన్న విద్యుత్ భవన్‌లో మంగళవారం సీజీఆర్ఎఫ్ (కన్స్యూమర్ గ్రీవెన్సెస్ రీడ్రెసెల్ ఫోరం) ఆధ్వర్యంలో గ్రీవెన్స్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్ఇ ఎలక్ట్రికల్ టిఆర్. చంద్ర మోహన్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ విద్యుత్ సమస్యల పరిష్కారానికి హాజరయ్యేవారు కరెంట్ బిల్లు రసీదు, ఆధార్ కార్డు తీసుకొని రావాలని పేర్కొన్నారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు గ్రీవెన్స్ డే నిర్వహించనునట్లు తెలిపారు. సిద్దిపేట్ డివిజన్ పరిధిలో గల విద్యుత్ వినియోదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరారు.

ప్రథమ ఏడాదిలో స్పాట్ అడ్మిషన్లు

- ప్రిన్సిపాల్ దుర్గారెడ్డి



నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల చిన్నకోడూరు, గుర్రాలగొంది కాలేజీలో ఇంటర్మీడియట్ ప్రథమ ఏడాది ఎంపీసీ, బైపీసీ గ్రూపులలో మిగిలిన సీట్ల కోరకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎ.దుర్గారెడ్డి ఓ ప్రకటనలో వెల్లడించారు. ఆసక్తి, అర్హతగల అభ్యర్థులు అన్ని ధ్రువ పత్రాలతో మంగళవారం ఉదయం 9గంటలకు హాజరుకావాలని సూచించారు. ఎంపీసీ మొదటి ఏడాదిలో ఎస్సీ-20, ఎస్సీ-సీ1, ఎస్టీ-2, బీసీ-1, మైనార్టీ-01, బైపీసీ మొదటి ఏడాదిలో ఎస్సీ-17, ఎస్సీ-సీ1, బీసీ-2 మైనార్టీ-01 ఖాళీలు ఉన్నాయని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఉలువలతో శ్రీకృష్ణున్ని రూపొందించిన రామకోటి



నవతెలంగాణ-గజ్వేల్

కృష్ణాష్టమి పురస్కరించుకొని వినూతనంగా నల్లనయ్య శ్రీకృష్ణునికి నల్లని ఉలువలను ఉపయోగించి అత్య అద్భుతంగా రూపొందించి సోమవారం రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి ప్రత్యేక పూజలు చేశారు. శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు చిత్రీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీకృష్ణుడు బోధించిన భగవత్ గీత ప్రతి ఒక్కరు చదవాలన్నారు. మన హిందూ సంస్కృతి సాంప్రదాయాలు, హిందూ ధర్మాన్ని మర్చిపోవొద్దు అన్నారు. భగవద్గీతలో శ్రీకృష్ణుడు అర్జునుడికి ఉపదేశించిన ప్రతి శ్లోకం సకల మానవాళికి ఉపయోగపడే జీవిత పాఠం అన్నారు.

మాజీ సర్పంచ్ ఆర్థిక సాయంతో దోమల, మందు పిచికారి



నవ తెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని జాలపల్లి గ్రామంలో దోమల, గడ్డి నివారణకు మాజీ సర్పంచ్ చొప్పరి సాగర్ వరలక్ష్మి సాగర్, గ్రామంలోని ప్రతి ఒక్క వార్డులో రూ.20వేల ఆర్థిక సాయంతో గడ్డి , దోమల మందులను సోమవారం పిచికారి చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలం సందర్భంగా గడ్డి ఏపుగా మొలకెత్తడంతోపాటు, దోమలు వృద్ధి చెంది ప్రజలను అనారోగ్యాలకు గురిచేస్తాయని, దీంతో ప్రజలకు డెంగ్యూ వ్యాపించే ప్రమాదం ఉన్నందున తన సొంత ఖర్చుతో గడ్డి దోమల మందు తీసుకువచ్చి గ్రామంలో పిచికారి చేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నర్మేట కాశి, రాములు, తుపాకుల పెద్దిరాజు, గుండెల్ని కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

యాదవ సంఘం నూతన కార్యవర్గం



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం బద్దిపడగ గ్రామంలో సోమవారం మురళి కృష్ణ యాదవ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. చైర్మెన్‌గా ముక్కెర ఐలేష్ యాదవ్ ఓటింగ్‌లో గెలుపొందారు. వైస్ చైర్మెన్‌గా గొడుగు మల్లేశం, కోశాధికారిగా గొడుగు చంద్రం, డైరెక్టర్స్‌గా పోతరబోయిన రాజయ్య, ముక్కెర చంద్రమౌళి, ముక్కెర శ్రీనివాస్‌లను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవుల నాగరాజు అభినందనలు తెలియజేశారు.

అక్రమంగా తరలిస్తున్న 38 క్వింటాళ్ల బియ్యాం సీజ్



నవతెలంగాణ-మర్కుక్

అక్రమంగా తరలిస్తున్న 38 క్వింటాళ్ల బియ్యాన్ని సీజ్ చేసి, కేసు నమోదు చేశారు. ఈ ఘటన సిద్దిపేట జిల్లాలోని మర్కుక్ మండలంలోని నర్సన్నపేట గ్రామ వద్ద చోటుచే సుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు పీడీఎస్ బియ్యాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా, రాజపేట మండల పరిధిలోని పుట్టగూడెం గ్రామానికి చెందిన మాలోత్ నవీన్ అక్రమంగా బోలేరా మినీ వ్యాన్ (టీఎస్ 07 యూజీ 1155)లో 38 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని తరలిస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు నర్సన్నపేట వద్ద గజ్వేల్ రూరల్ సీఐ మహేందర్ రెడ్డి, ఎస్ఐ దామోదర్‌లు పట్టుకుని రేషన్ బియ్యంతో పాటు మినీ వ్యాన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ సాయికుమార్, తదితరులున్నారు.

మంద కృష్ణ మాటలను తీవ్రంగా ఖండిస్తున్నాం




నవతెలంగాణ-సిద్దిపేట

మాల మేధావులందరూ మను వాదులే అన్న మందకృష్ణ వ్యాఖ్యా నించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్ మద్దెల నర్సింలు అన్నారు. సోమవారం సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ దళిత ఐక్య ఉద్యమాలకు మాలలు అందరూ ఏకమై పోరాటం చేస్తుంటే తట్టుకోలేక మందకృష్ణ మతిభ్రమించి మాట్లాడుతున్నారని అన్నారు. రిజర్వేషన్ల కోసం మాల మాదిగలు కలిసి కొట్లాడితేనే రిజర్వేషన్లు ఇప్పటికీ కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. మాల మాదిగల మధ్య ద్వేషాలు సృష్టించి కాలం వెళ్లిస్తూ నీకు త్వరలోనే నీ సామాజిక వర్గ అంబేద్కర్ యుకులే నీకు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరిం చారు. ఈ సమావేశంలో నాయకులు ర్యాకం శ్రీరాములు, ఎలుక దేవయ్య, వెన్న రాజు, కొదాది శ్రీనివాస్, గుడిమల్ల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

మిట్టపల్లిలో జూట్ బ్యాగ్ తయారీపై అవగాహన

- అవగాహన కార్యక్రమంలో ప్రతినిధులు



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లిలో జూట్ బ్యాగు తయారీపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా జూట్ లంచ్ బ్యాగ్, పౌచ్, ఫోల్డర్, లగేజ్, లాప్టాప్ బ్యాగులు తయారీ గురించి గ్రామస్తులకు వివరించి సర్టిఫికెట్లు పంపిణీ చేసినట్లు నిర్వాహకులు సోమవారం తెలిపారు. జూట్ బ్యాగులతో కలిగే లాభాలను ఈ సందర్భంగా నిర్వాహకులు వివరించారు.

పడకేసిన పారిశుధ్యం



- పెరుగుతున్న డెంగ్యూ కేసులు
- ఒకే నెలలో 44 కేసులు
- ప్రభుత్వం స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలి

నవతెలంగాణ-సిద్ది పేట

వర్షాకాలం వచ్చిందంటే సీజనల్ వ్యాధులు రావడం సహజం. కానీ వాటి నిర్మూలనకు ప్రభుత్వం ముందస్తుగా చర్యలు చేపడితే వాటిని నివారించడం కూడా సాధ్యమే. వర్షాకాలంలో వర్షపు నీరు నిలువ ఎక్కువ ప్రాంతాలలో ఉండడం మూలంగా దోమల పెరుగుదల ఎక్కువగా ఉండే అవకాశం ఉంటుంది. దీంతో డెంగ్యూ, మలేరియా వ్యాధులు ఎక్కువగా రావడానికి అవకాశం ఉంటుంది. జిల్లాలో నేటికీ 52 డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. అనేక మందికి వైరల్ ఫీవర్, ఇతర జ్వరాలతో బాధపడుతున్నారు. వీటన్నింటికీ మూలం పారిశుధ్య నిర్వహణ లోపం, దోమల పెరుగుదల. గ్రామాలలో ప్రజా ప్రతినిధులు లేకపోవడం వలన స్పెషల్ ఆఫీసర్ల పాలనలో పారిశుద్ధ్య నిర్వహణ అంతగా జరగడం లేదని తెలుస్తుంది. దీంతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. జిల్లాలో హుస్నాబాద్, చేర్యాల, సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక మున్సిపల్ కేంద్రాలు ఉన్నాయి. ఈ మున్సిపాలిటీలో కూడా దోమల నివారణకు ఫాగింగ్ చేసిన దాఖలాలు లేవు. ప్రభుత్వం దోమల నివారణ కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.



జనవరి నుంచి ఆగస్టు వరకు జిల్లాల్లో 52 డెంగ్యూ కేసులు నమోదు

ఈ ఏడాది జనవరి నుంచి జూలై వరకు జిల్లా వ్యాప్తంగా 8 డెంగ్యూ కేసులు నమోదు అయినట్లు వైద్య శాఖ అధికారులు తెలిపారు. కానీ ఆగస్టులో 26 రోజులలో 44 డెంగ్యూ కేసులు నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఈ ఏడాదిలో 52 డెంగ్యూ కేసులు ఇప్పటివరకు నమోదు అయ్యాయి. ఈ మధ్యనే సిద్దిపేట, గజ్వేల్ డివిజన్‌ల్లో డెంగ్యూ మరణాలు జరిగాయి. అధికారిక లెక్కల ప్రకారం 52 డెంగ్యూ కేసులు నమోదు కాగా, అనధికారికంగా మరిన్ని కేసులు ఉంటాయి. అంతేకాకుండా దోమల బెడదతో విష జ్వరాలు కూడా జిల్లా వ్యాప్తంగా అనేకంగా నమోదు అవుతున్నాయి. ప్రభుత్వం గ్రామపంచాయతీ, మున్సిపాలిటీలలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

గత ఏడాది 62 డెంగ్యూ కేసులో నమోదు

గత ఏడాది జిల్లావ్యాప్తంగా 62 డెంగ్యూ కేసులు నమోదు కాగా, రాష్ట్రంలో టాప్ టెన్‌లో సిద్దిపేట జిల్లా నిలిచింది. ఈ ఏడాది కేసుల నమోదు తగ్గించాలని 62 డెంగ్యూ కేసులో ఏ ప్రాంతాలలో నమోదు అయ్యాయో ఆ ప్రాంతాలను హై రిస్క్ కేంద్రాలుగా గుర్తించి, వైద్యశాఖ అధికారులు వారి శాఖ పరంగా ఆ ప్రాంతాలలో దోమల నివారణకు ముందస్తుగా పిచికారి చేయించారు. గత ఏడాది సిద్దిపేట అంబేద్కర్ నగర్ పీహెచ్‌సీ పరిధిలో 12 డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. నాసరపుర, సిరిగిరి పల్లి కేంద్రాల్లో 5 చొప్పున డెంగ్యూ కేసులు నమోదు అయ్యాయి. జిల్లావ్యాప్తంగా 37 పీహెచ్‌సీ సెంటర్లలో, 8 బస్తీ దావఖాన, 5 తెలంగాణ వైద్య విధాన పరిషత్ కేంద్రాలలో, ఒకటి డీఎంఈ ఆధ్వర్యంలోని కేంద్రాలలో డెంగ్యూకు సంబంధించిన టెస్టులను వైద్య శాఖ అధికారులు నిర్వహిస్తున్నారు. అయినప్పటికీ పారిశుధ్య నిర్వహణ లోపం మూలంగా ఈ ఏడాదిలో 52 డెంగ్యూ కేసులు నమోదు అయ్యాయి. గ్రామాలలో సర్పంచులు లేకపోవడం, ప్రభుత్వం నుంచి ప్రత్యేక గ్రాంట్ లేకపోవడం మూలంగా పారిశుధ్య నిర్వహణ లోపం జరుగుతుందని, ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రజల కోరుతున్నారు.

కొమ్మూరికి చెంచాగిరి చేయడం మానుకోవాలి

- సీపీఐ(ఎం)ను విమర్శిస్తే ప్రజలే తన్ని తరిమే రోజులోస్తాయి
- సీపీఐ(ఎం)చేర్యాల మండల, పట్టణ కార్యదర్శులు



నవతెలంగాణ-చేర్యాల

భూ అక్రమాలకు పాల్పడుతున్న మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ జనగామ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి చెంచాగిరి చేయడం మానుకోవాలని సీపీఐ(ఎం) చేర్యాల మండల, పట్టణ కార్యదర్శులు కొంగరి వెంకట మావో, రాళ్ల బండి నాగరాజులు అన్నారు. సీపీఐ(ఎం) ముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం చేర్యాల మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో పోలోజు శ్రీహరి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వెంకట మావో, నాగరాజులు మాట్లాడుతూ రైతుల బాధలు తెలియని పూటకో పార్టీని మారుస్తూ ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీలోకి చేరి తమ ఆస్తులు, ఉనికిని కాపాడుకునే వారు భూ అక్రమాలకు పాల్పడుతున్న కొమ్మూరి ప్రతాపరెడ్డికి తొత్తులుగా మారి చెంచాగిరి చేస్తూ వాస్తవాలు మాట్లాడే ప్రజలు, రైతుల కోసం పోరాడే తమ పార్టీని విమర్శించే ఏ ఎండకు ఆ గొడుగు పట్టే నాయకులను తన్ని తరిమే పరిస్థితులు వస్తాయని హెచ్చరించారు. మీకు దమ్ముంటే ఏ గ్రామానికి రమ్మంటై ఆ గ్రామానికి వస్తాం రైతుల రుణమాఫీ పై వాస్తవ పరిస్థితులు, ఇంకెంత మంది రైతులకు రుణమాఫీ కావాల్సి ఉందో మీకు అర్థం చేపిస్తామని తెలిపారు. ఆంక్షలు లేకుండా ప్రతి రైతుకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేసేంతవరకు అధికార కాంగ్రెస్ పార్టీ పై సీపీఐ(ఎం)పార్టీ పోరాటాన్ని కొనసాగిస్తుందన్నారు. పార్టీలు ఫిరాయిస్తు భూ కబ్జా కోరు ప్రతాప్ రెడ్డితో అంట గాగుతూ తమ పార్టీని విమర్శిస్తే రైతులు, ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. చేర్యాల ప్రాంత అభివృద్ధిని పట్టించుకోకుండా, ప్రజా సమస్యలు, రైతుల సమస్యలను గాలికొదిలేస్తూ భూ ఆక్రమణలకు పాల్పడుతూ నామినేటెడ్ పదవులను విచ్చలవిడిగా అమ్ముకొని సొమ్ము చేసుకుంటు జనగామ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా కొనసాగుతూ సిద్దిపేట జిల్లా చేర్యాల ప్రాంతాన్ని దోచుకుంటున్న కొమ్మూరి ప్రతాపరెడ్డికి వత్తాసు పలుకుతూ సీపీఐ(ఎం)ను విమర్శించే అర్హత మీకు లేదన్నారు. కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆక్రమించిన భూదాన్ భూమి సర్వే నంబర్ 1030 లోని ఏడెకరాల ఒక గుంట విస్తీర్ణం భూమిని మున్సిపాలిటీకి అప్పగించాల్సిన వెంచర్ భూములను ప్రభుత్వానికి వెంటనే అప్పగించి మీ నిజాయితీని చాటుకోవాలన్నారు. లేకుంటే వీరోచిత పోరాట చరిత్ర గల చేర్యాల ప్రజలు తన్ని, తరిమే పరిస్థితి వస్తుందని, ఇకనైనా పద్ధతి మార్చుకొని సక్రమంగా వ్యవహరించాలన్నారు. సమావేశంలో బోయిని మల్లేశం, రాళ్ల బండి భాస్కర్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

రూ.వెయ్యి కోట్లతో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- కరీంనగర్ ఆటో యూనియన్ జేఏసీ అడహాక్ కమిటీ చైర్మెన్ రాజేందర్
- రూ.12 వేల భృతికి బదులుగా రూ.20 అందజేయాలని డిమాండ్
- మృతి చెందిన ఆటో కార్మికులకు ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి



నవతెలంగాణ-బెజ్జంకి

రాష్ట్రంలోని ఆటో కార్మికుల సంక్షేమానికి రూ.వెయ్యి కోట్లతో ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కరీంనగర్ ఆటో యూనియన్ జేఏసీ అడహాక్ కమిటీ చైర్మెన్ మద్దేల రాజేందర్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం మండల కేంద్రంలోని బాలికల ప్రభుత్వోన్నత పాఠశాల ఆవరణంలో ఏర్పాటుచేసిన లక్ష్మి నరసింహ స్వామి ఆటో యూనియన్ కార్మికులతో జేఏసీ అధ్యక్షుడు రాజేందర్ నూతన మండల జేఏసీ కమిటీ నియమాకంపై సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సులో కల్పించిన ఉచిత ప్రయాణంతో ఆటో కార్మికుల జీవనం భారంగా మారిందన్నారు. ఆటో కార్మికులకు ప్రభుత్వం రూ.12 వేలు చేయూతగా అందిస్తామని ఇచ్చిన హామీకి బదులుగా రూ.20 వేలు అందించాలని డిమాండ్ చేశారు. జీవనం భారంగా మారి మృతిచెందిన ఆటో కార్మికులను ప్రభుత్వం చేయుతనందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ ఆటో యూనియన్ జేఏసీ అడహాక్ కమిటీ సభ్యులు మద్దుల రాంగోపాల్ రెడ్డి, నాగుల మహేందర్, బోటుక ఐలేశ్, మానకొండూర్ నియోజకవర్గ ఆటో యూనియన్ అధ్యక్షుడు అంతగిరి సంపత్, ఉపాధ్యక్షుడు సొల్లేటి అంజనేయులు, మండలాధ్యక్షుడు రామంచ మల్లేశం, ప్రధాన కార్యదర్శి బింగి శేఖర్, కోశాధికారి వడ్లూరీ లక్ష్మన్, కార్యవర్గ సభ్యులు బాబర్ ఖాన్, గంగుల ఐలయ్య, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

మండల జేఏసీ కమిటీ నియమాకం..

ఆటో కార్మికుల సంక్షేమం కోసం నూతన మండల జేఏసీ కమిటి ఏర్పాటుచేసినట్లు కరీంనగర్ జిల్లా జేఏసీ అడహాక్ కమిటీ చైర్మెన్ రాజేందర్ తెలిపారు. జేఏసీ కమిటీ సభ్యులుగా గంగుల ఐలయ్య, పోతుల సురేశ్, అడేపు చిరంజీవి నియమాకమైనట్లు మండలాధ్యక్షుడు రామంచ మల్లేశం తెలిపారు. అనంతరం ఆటో యూనియన్ సభ్యులు జేఏసీ కమిటీ సభ్యులను అభినందించారు.

సాయి జీడీఆర్ ప్రిన్సిపాల్‌కు అవార్డు



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రాంతంలో 30 ఏళ్ల విద్యారంగానికి చేసిన కృషికి దక్కింది. గజ్వేల్ పట్టణంలో విద్యాసంస్థలను స్థాపించి అందులో మంచి విద్యాబోధన అందించి విద్యార్థుల తల్లిదండ్రుల మన్ననలు పొందిన సాయి జీడీఆర్ ప్రిన్సిపాల్ సోమేశ్వర్ రెడ్డికి ఎడ్యుకేషన్ ఐకాన్ ఆఫ్ ది ఇయర్ 2024 అవార్డు దక్కిందని నిర్వాహకులు తెలిపారు. గజ్వేల్‌లోనే కాకుండా ఇతర ప్రాంతాల్లో కూడా సాయి జీడీఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు మంచి గుర్తింపు ఉంది. దీంతో సోమేశ్వరుడికి మంచి గుర్తింపు దక్కిందని చెప్పాలి. ఈ సందర్భంగా విద్యావేత్త, సిద్ధిపేట జిల్లా టీఆర్ఎస్ఎంఏ జిల్లా అధ్యక్షులు, సాయి జీడీఆర్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సామాజిక అభ్యున్నత కోసం అక్షరాన్ని ఆయుధంగా మలిచి ముందుకు సాగుతున్నమన్నారు. ఆ యుద్ధంలో విద్యార్థులే సారథులని అన్నారు. ప్రముఖ విద్యారంగా ప్రోత్సహకంగా సమస్త యూనివర్సల్ మెంటర్ అసోసియేషన్ సంస్థ ఈనెల 24న అవార్డు అందించినట్లు తెలిపారు. ఈ అవార్డు మరింత బాధ్యతను పెంచిందని పేర్కొన్నారు. విద్యార్థులు వారి తల్లిదండ్రుల ప్రోత్సాహంతో సాయి జీడీఆర్ పాఠశాల ఉన్నత స్థాయికి ఎదిగిందని అన్నారు. అంతేకాకుండా విద్యార్థులను మెరు గుపరిచేందుకు అనేక స్లిప్పు టెస్టులు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు విద్యార్థి ఎదుగుదల, క్రమశిక్షణ, పట్టుదల విషయాలను తల్లిదండ్రులకు చేరవేసి విద్యార్థిని మరింత పదునుగా తీర్చిదిద్దడమే సాయి జీడీఆర్ లక్ష్యంగా ముందు సాగుతుందన్నారు. 30 ఏళ్ల విద్యారంగంలో ఆటుపోట్లు ఎదుర్కొన్న వెనుకకు తగ్గకుండా మెరుగైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులను ఎంపిక చేసుకొని ఇంగ్లీష్ పాఠశాలలోనే మంచి గుర్తింపు పొందిందన్నారు. ఈ అవార్డు విద్యార్థుల తల్లిదండ్రుల విజయమే అని అన్నారు.

పేదలకు ఇండ్లు పంపిణీ చేయండి

- గత ప్రభుత్వంలో నిలిచిపోయిన నిర్మాణాలు పూర్తి చేయండి
- సీపీఐ పార్టీ రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు బట్టు దయానంద రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

గత ప్రభుత్వంలో నిర్మించి వదిలిపెట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పేదలకు పంచాలని సీపీఐ రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు బట్టు దయానంద రెడ్డి అన్నారు. సోమవారం గజ్వేల్‌లో స్థానిక విలేకరులతో ఆయన మాట్లా డుతూ గత ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా కొన్ని గ్రామాల్లో ప్రభుత్వ స్థలాలు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టి వదిలేసినట్లు వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా చాలా చోట్ల పిల్లర్ల స్థాయిలో, బేస్మెంట్ స్థాయిలోనే కొన్ని ఉన్నాయని వాటిని పూర్తిచేసి ఆ గ్రామాల్లో ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి అందించాలన్నారు. గత ప్రభుత్వం ఇల్లు నిర్మించినప్పటికీ పంపిణీలో నిర్లక్ష్యం చేసిందన్నారు. అదే పాపం గజ్వేల్‌లో ఇప్పటికీ కొనసాగుతుందని ఆవేదన చెం దారు.రూ.కోట్ల డబ్బులు కేటయించి ఒక గజ్వేల్ నియోజకవర్గంలోనే 4700 ఇల్లు నిర్మించినట్లు ఇందులో కేవలం కొన్ని చోట్లనే పంపించే శారన్నారు. మరో మూడు వేలకు పైగా ఇండ్లు నిర్మాణం దశలోనే నిలిచిపోగా మరికొన్ని పూర్తిగా కిటికీలు తలుపులు బిగించడంలో ప్రభు త్వం నిర్లక్ష్యం వహించింది అన్నారు. వీటన్ని టిని గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం ఆ గ్రామాల్లో ఉన్న పేదలకు పంపిణీ చేస్తే గుర్తింపు ఉంటుందని చెప్పుకోచ్చారు. సర్కార్ తుమ్మలతో నిండిపోయి సంఘ వ్యతిరేక కార్యకలాపా లకు నిలయంగా మారినట్లు చెప్పారు. కాంట్రాక్టర్యు బిల్లు ఇవ్వనందున మధ్యంతరన వదిలేసినట్లు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వం మంజూరు చేస్తామని చెప్పిందని అయితే ఈ ఇళ్లను పూర్తి చేసి పేదలకు అప్పగిస్తే బాగుంటు ందన్నారు. ఇంటి స్థలం ఉన్నవారికి ప్రభుత్వం ఇస్తామని హామీ ఇచ్చిందని వారికి రూ.ఐదు లక్షలు ఇవ్వాలని కోరారు. ప్రతి నియోజక వర్గానికి 3,500 ఇండ్లు మంజూరు చేసి ఐదు లక్షలు ఇస్తామని హామీ ఇచ్చిందని ప్రస్తుతం గత ప్రభుత్వ ంలో పూర్తికాని ఇళ్లను పూర్తిచేసి పంపిణీ చేయాలని కోరా రు. ఉన్న ఇండ్లపై ప్రభుత్వం సర్వే నిర్వహించాలని ఆయన కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సీ పీఐ పార్టీ గజ్వేల్ నియోజకవర్గం కార్యదర్శి శివలింగ కృష్ణ, పాల్గొన్నారు.

పేదలపెన్నిధి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్



నవతెలంగాణ-మద్దూరు

పేదల పెన్నిధి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా దూల్మిట్ట మండలంలోని బైరాన్ పల్లి బెక్కల్ గ్రామాలలో వివిధ రకాల వ్యాధులతో బాధపడుతున్న వారికి ప్రభుత్వం నుంచి 1.5లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. బైరాన్ పల్లి గ్రామంలో లక్ష్మి, రామిని కిషన్, బెక్కల్ గ్రామంలో తీగుళ్ళ లక్ష్మీ , రావుల కమలాకర్ , కల్లెం రాములు లకు మంజూరైన చెక్కులను వారికి ఆయన అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దూల్మిట్ట మండలం కాంగ్రెస్ మహిళా అధ్యక్షులు చల్లా లత రెడ్డి, బెక్కల్ దేవస్థానం చైర్మెన్ చొప్పరి మల్లేశం, బైరాన్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ బండి శ్రీనివాస్, బైరాన్ పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కొలిపాక ఉపేందర్, బెక్కల్ గ్రామ శాఖ అధ్యక్షులు భాషబోయిన నర్సిములు, యూత్ అధ్యక్షులు కొత్తపల్లిబాపురాజు, ఎస్ఎస్‌యూఐ మండలం అధ్యక్షులు నాచగోని రితేష్, బెక్కల్ గ్రామ ఇందిరమ్మ కమటీ అధ్యక్షులు గుండె రాజు, యూత్ గ్రామ శాఖ అధ్యక్షులు యాటాల కరుణాకర్, మండలం కోశాధికారి లకావత్ కిషన్, మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎర్ర కిష్టయ్య గ్రామ సోషల్ మీడియా అధ్యక్షులు అప్పిస్ మహేష్, గ్రామ నాయకులు, పాల్గోన్నారు

కొండపోచమ్మ చెరువు శిఖంలో అక్రమ నిర్మాణాలను తొలగించాలి

- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్



నవతెలంగాణ-చేర్యాల

మండలం నాగపురి గ్రామ రెవెన్యూ శివారు కొండ (నల్ల) పోచమ్మ చెరువు శిఖంలో నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్ ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలో సోమవారం అశోక్ విలేకరులతో మాట్లాడుతూ నాగపురి రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 831లో కొండపోచమ్మ చెరువు 22.02 ఎకరాల విస్తీర్ణంలో ఉన్నదని ఈ చెరువుకు వందలాది ఎకరాల ఆయకట్టు ఉందన్నారు. కొండపోచమ్మ చెరువు శిఖంలో కొందరు అక్రమార్కులు భూమిని ఖబ్జా చేసి నిర్మాణాలు చేశారని ఆరోపించారు. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులకు, అధికారులకు గ్రామస్తులు పలుమార్లు పిర్యాదు చేసినా ఏ ఒక్కరూ పట్టించుకోలేదని తెలిపారు. చెరువు శిఖం ఖబ్జా విషయంలో రెవెన్యూ, ఐబీ అధికారులకు ఎన్నో సార్లు ఫిర్యాదు చేసిన అధికారులకు కనీసం చీమ కుట్టినట్లు కూడా లేదని మండిపడ్డారు. చెరువు రక్షణ కోసం వెళ్ళిన గ్రామస్తులపై ఖబ్జా దారులు అనేక కేసులు పెట్టారని, హైడ్రా తరహాలో చెరువు శిఖంలో ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించి చెరువు శిఖం భూమిని కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-కొండపాక

మండలం సిరిసినగండ్ల ఉన్నత పాఠశాలలో 2008-09లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. దాదాపు 15 ఏళ్ల తర్వాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. గతంలో పాఠశాలలో గడిపిన మధుర స్మృతులను, జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుని సంతోషంగా గడిపారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలుకరించుకొని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తమకు విద్యాబుద్దులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువా, మెమోంటోలతో సన్మానించారు.

శ్రీ కృష్ణ దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తాం

- అభివృద్ధికి రూ.లక్ష విరాళం
- బీఆర్ఎస్ మహారాష్ట్ర ఇన్చార్జి కల్వకుంట్ల వంశీధర్ రావు

నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

శ్రీ కృష్ణ దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని బీఆర్ఎస్ పార్టీ మహారాష్ట్ర ఇన్చార్జి కల్వకుంట్ల వంశీధర్ రావు అన్నారు. శ్రీ కష్ణాష్టమి జన్మదిన సందర్భంగా సోమవారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని ఇర్కోడు గ్రామ శివారులో శ్రీ కృష్ణ భగవాన్ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకృష్ణ భగవాన్ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని దేవుణ్ణి ప్రార్ధించినట్లు తెలిపారు. అదేవిధంగా ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయంగా రూ.లక్ష విరాళం ఇవ్వడం జరిగిందని భవిష్యత్తులో దేవాలయం మరింత కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖదీర్, ఏజాజ్ పటేల్, ఎస్ఎన్ గౌడ్. రాజ్ కుమార్, మహేశ్ గౌడ్, వెంకట్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజల రక్షణ కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

- సిద్దిపేట ఏసీపీ మధు



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

ప్రజలకు రక్షణ కల్పించడంతో పాటు సెన్సాఫ్ సెక్యూరిటీ భద్రతాభావం కలిగించడం కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం ను నిర్వహిస్తున్నట్లు సిద్దిపేట ఏసీపీ మధు తెలిపారు. సోమవారం సీపీ ఆదేశాల మేరకు సిద్దిపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో, టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కేసీఆర్ నగర్ డబుల్ బెడ్ రూమ్ కాలనీలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించి, ఎలాంటి పేపర్లు లేని 28 మోటార్ సైకిళ్లతో పాటు, ఒక కారు, ఒక ఆటోను సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏసీపీ మధు మాట్లాడుతూ నూతన చట్టాల పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. సీజ్ చేసిన వాహనాలకు సంబంధించిన పత్రా లు చూపించి తీసుకొని వెళ్లవ చ్చని, తనిఖీల్లో దొరికిన లిక్కర్ గుట్కాలపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎలాంటి పరిచయం లేని వారికి ఇల్లు కిరాయికి ఇవ్వవద్దని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ సీఐ ఉపేందర్, త్రీ టౌన్ సీఐ విద్యాసాగర్, దుబ్బాక సీఐ శ్రీనివాస్, ఎస్ఐలు నరసింహారావు, కనకయ్య, అసిఫ్, అపూర్వ రెడ్డి, రాజేష్, హరీష్, పరుశురామ్, ఆర్ఎస్ఐలు రోహిత్, బాలకృష్ణ, వెంకటరమణ, అంజయ్య పాల్గొన్నారు.

లయన్స్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ

- లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గుడాల రాధాకృష్ణకు సన్మానం

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ ప్రభుత్వ దవాఖాన వద్ద లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అల్పాహార పంపిణీ సోమవారం 4 వ ఏడాది 56వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా లయన్ గోలి సంతోష్ మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని లయన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో ప్రతి రోజూ ఉదయం ప్రభుత్వ దవాఖాన వద్ద అల్పాహారం పంపిణీ చేయడం జరుగుతుంది అని లయన్ గుడాల రాధాకృష్ణ జన్మదినం సందర్భంగా అల్పాహారంతో పాటు బిర్యాని, అరటి పండ్లు, బ్రెడ్ పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. అనంతరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గుడాల రాధాకృష్ణకు శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు మల్లేశం గౌడ్, లయన్ పరమేశ్వర చారి,లయన్ సంజయ్ గుప్త,లయన్ అజయ్, తదితరులు పాల్గొన్నారు.

ఏసీపీ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

జిల్లా కమిషనర్ అనురాధ ఆదేశానుసారం నాకాబంది వాహనాల (వాహనాల తనిఖీ) నిర్వహించడం జరిగిందని గజ్వేల్ ఏసీపీ కె. పురుషోత్తం రెడ్డి అన్నారు. సోమవారం గజ్వేల్ సీఐ సైదా ఆధ్వర్యంలో నాకాబంది వాహనానికి నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ గజ్వేల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తూప్రాన్ చౌరస్తా, ఐటీసీ బిల్డింగ్ చౌరస్తా, ప్రజ్ఞాపూర్ ఏసీపీ ఆఫీస్ ఎదురుగా నాకాబంది (వాహనాల తనిఖీ) నిర్వహించడం జరిగిందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ, అక్రమ రవాణా నివారణ, దొంగతనాల నివారణ గురించి వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగిందన్నారు. ట్రాఫిక్, రోడ్డు నిబంధనలు పాటించకుండా నెంబర్ ప్లేట్ లేని తదితర ట్రాఫిక్ వైలేషన్ పై 42 వాహనాలపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. 3 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడంతో పాటు నార్కోటిక్ డ్రగ్స్ టెస్టింగ్ మిషన్ గురించి అవగాహన కల్పించమన్నారు. గజ్వేల్ పట్టణం మూడు ప్రదేశాలలో నాకాబంది (వాహనాల తనిఖీ) నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన ముగ్గురి పై డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. తరచుగా సర్ప్రైజ్ వాహనాల తనిఖీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ అడిషనల్ సీఐ ముత్యంరాజు, ఎస్ఐలు శంకర్, కరుణాకర్ రెడ్డి, విజయ్ కుమార్, దామోదర్, చంద్రమోహన్, గజ్వేల్ టౌన్, గజ్వేల్ రూరల్ సర్కిల్సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-మిరుదొడ్డి



ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ధర్మారం చిన్న ఎల్లయ్య కుటుంబానికి దుబ్బాక ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ఆర్థిక సహాయం చేశా రు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మద్దెల రాజేశం సుదర్శన్లు వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అనంతరం వారి కుటుంబానికి అండగా ఉంటానని ధీమా వ్యక్తం చేశారు. ఎల్లయ్య మరణం బాధాకరమని అన్నారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు నెరెండ్ల భూమగౌడ చెన్నై భూపాల్ మల్యాపురం నర్సింలు అల్లిబిల్లి కుమార్ చిన్నగల్ల బాలకుమార్ గుడ్డొల్ల కనకరాజు పాల్గొన్నారు

నవతెలంగాణ-మర్కుక్



మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన వడ్ల వెంకటేష్ అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ పాండు గౌడ్ సోమవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పిట్ల సత్యనారాయణ, జుట్టు సుధాకర్, మేకల శ్రీనివాస్, కుమ్మరి కరుణాకర్, తదితరులున్నారు.

లక్ష్మీ నరసింహస్వామి ఆలయం వద్ద పోటెత్తిన భక్తులు

నవతెలంగాణ-మర్కుక్



శ్రావణ మాసంలో భాగంగా మండలంలోని గణేష్ పల్లి గ్రామ శివా రులో గల బాట లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి భక్తులు మొక్కులు తీర్చుకోవడానికి ప్రతి శని, సోమవారం రోజున ఎడ్ల బండ్లతో ఊరేగింపుగా వచ్చి స్వామి వారికి భక్తులు తెచ్చిన నూనె, పసుపు, కుంకుమ, బియ్యం, సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంత రం ఆల య పరిసరాల్లో వనభోజనాలు వండుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆల య అర్చకులు రేణిగుంట ఉపేందర్, దయానందం, మధు పంతులు, తదితరు లున్నారు.

ఆరు గ్యారెంటీలను అమలు చేయండి


- గజ్వేల్ డిపోకు కొత్త బస్సులు ఇవ్వండి
- గజ్వేల్ మండల బీజేపీ ఉపాధ్యక్షులు బారు అరవింద్



నవతెలంగాణ-గజ్వేల్

ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని గజ్వేల్ మండలం బీజేపీ ఉపాధ్యక్షులు బారు అరవింద్ డిమాండ్ చేశారు. సోమవారం గజ్వేల్లో ఆయన మాట్లాడుతూ ఉచిత బస్సు ప్రయాణం మినహా ఈ పథకం కూడా పూర్తిస్థాయిలో అమలు కాలేదని అన్నారు. మహిళలకు బస్సులు కూడా సరిపోవడం లేదని ఇటీవల రాఖీ పండుగకు మహిళలు చాలా ఇబ్బందులకు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ బస్ డిపోకు మరికొన్ని బస్సులు కేటాయించాలని డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లాలోని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఉండడంతో బస్సులు కొత్తవి మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా అసలే అమలు కానీ ఇతర హామీలను, గ్యాస్, ఉచిత 200 యూనిట్ల విద్యుత్తు పూర్తిస్థాయిలో కాలేదని తెలిపారు. చాలామంది గ్యాస్ కోసం దరఖాస్తులు చేసుకున్నప్పటికీ ఇంకా ప్రభు త్వం ఆన్లైన్ తిరిగి ప్రారంభించలేదని ఆయన అన్నారు. కేవలం ఉచిత విద్యుత్ కోసమే ఆన్లైన్ ప్రారంభమైందన్నారు. గ్యాస్ కోసం కూడా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ గజ్వేల్ నియోజకవర్గంలో 1500 మంది వరకు రైతులు ఉన్నారని ఇంకా కాని వారు 3000 వేల మంది ఉన్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

రెండు కార్లు ఒక దానినొకటి ఢీ కొన్న ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన సిద్దిపేట జిల్లా కేంద్రంలోని పొన్నాల చౌరస్తా వద్ద చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్కు చెందిన ఎస్డీ. సాదత్ ఉల్లా, అసద్ ఉల్లాలు ఎర్టిగా కారులో హైదరాబాద్ నుంచి రామగుండం వెళుతున్న క్రమంలో, సిద్దిపేట పొన్నాల ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద కు చేరుకోగానే, రాంగ్ రూట్లో పెద్దపల్లి జిల్లాకు చెందిన కాడే సూర్య నారాయణ, కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం వెదురు పల్లి గ్రామానికి చెందిన బత్తిని శ్రీనివాస్లు ప్రయాణిస్తున్న కారు వీరి కారును వేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కాడే సూర్య నారాయణ చేయి విరిగిపోగా, తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. అసద్ ఉల్లా కాలు విరిగిపోయింది. స్థానికుల సమాచారం మేరకు 108 ఈఎంటీ నరేంద్ర, పైలేట్ కొమ్ముగల్ల శ్రీనివాస్ లు క్షతగాత్రులకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఎంపీను కలిసిన బీజేపీ నాయకులు

నవతెలంగాణ-ములుగు : సిద్దిపేట జిల్లా ములుగు మండల బీజేపీ నాయకులు చింతల అరుణ్ కుమార్ రెడ్డి ఆదివారం ఉదయం మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావును మర్యాదపూ ర్వకంగా తన నివాసంలో కలిశాడు. ఈ కార్యక్రమంలో ములుగు మండల కో కన్వీనర్ సత్యం యాదవ్, క్రాంతి, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

కాలాలకు అతీతంగా పంటల సాగు

- బంతిపూలు, ఆకుకూరల దిగుబడి బాగు



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణానికి చెందిన రైతు నర్సింలు కాలాలకు అతీతంగా పంటలు పండిస్తున్నారు. ఏ సీజన్లో ప్రజలకు అవసరమున్న పూల తోటలు, కూరగాయల తోటలు ప్రత్యేక దృష్టి పెట్టి పంటలు సాగు చేస్తారు. గజ్వేల్ పట్టణంలో ముట్రాజ్ పల్లి రోడ్డులో ఉన్న గుంటుకు రామచంద్రం ఇదే పద్ధతిలో పంటలు సాగు చేస్తున్నారు. అంతేకాకుండా గజ్వేల్ మండలం సంగుపల్లి, ధర్మ రెడ్డిపల్లి, జాలిగామ, కోమటి బండ తదితర గ్రామాల్లో రైతులు కాలాలకు అతీతంగా పంటలు సాగుచేస్తూ అధిక దిగుబడును సాధిస్తున్నారు. భూమికి అనుగుణంగా, కాలాలకు అనుగుణంగా పంటలు సాగు చేసి కొంత ఆర్థికంగా పర్వాలేదని రైతులు పేర్కొంటున్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తో పాటు నియోజకవర్గంలో చాలామంది రైతులు ఇదే స్థాయిలో పంటలు పండిస్తున్నారు. వంకాయ, బెండకాయ, కోతిమీర్, పుదీనా తదితరులు పంటలపై రైతులు దృష్టి పెట్టారు. తక్కువ నీటితో సాగుతున్న పంటలు కొంత ఆర్థికంగా రైతుకు లాభంగా ఉన్నాయంటున్నారు.రైతులకు వాణిజ్య పంటలు కురిపిస్తున్నాయని చెప్పాలి. పత్తి ,మొక్కజొన్న, వరి పంటల సాగులతో నష్ట లాభాలు ఎట్లున్న వాణిజ్య పంటలపై రైతులు మక్కువ చెబుతున్నారు. జిల్లాలో సుమారు 30 వేల మంది రైతులు 15 వేల ఎకరాల్లో వివిధ కూరగాయలు పండిస్తున్నారు. పాలకూర, పచ్చ కూర, తోటకూర, కరివేపాకు, కొత్తిమీర, బీరా కాకర, వంకాయ, సోలా మిరప బీన్స్, దొండా, బెండకాయలు క్యారెట్ తదితర కూరగాయల పంటలపై దృష్టి పెట్టి రైతులు సాగు చేస్తూ అధిక లాభాలు గిట్టుబాటు ధర పొందుతున్నారు.

ఇతర పంటలు

ఇతర పంటలకు ప్రత్యామ్నాయంగా పలువురు రైతులు ఆరుతడి పంటలపై ఆసక్తి చూపుతున్నారు. గతంలో నీటి ఎద్దడి కారణంగా ఆరు తడి పంటలను ఎంచుకున్నారు. ఇప్పుడు నీటి లభ్యత పుష్కలంగా ఉంది. అయినా వాణిజ్య పంటలు సాగు చేసుకుని లాభాలు పొందాలన్న ఉద్దేశంతో జిల్లాలో చాలా మంది



అన్నదాతలు తక్కువ నీటితో పండే పంటలను ఎంపిక చేసుకుంటున్నారు. ముఖ్యంగా కూరగాయలు, తీపి మొక్కజొన్న, ఉల్లిగడ్డ, పూల తోటల పెంపకంపై శ్రద్ధ చూపుతున్నారు. మొక్కల (నారు) విక్రయ కేంద్రాలు అందుబాటులోకి రావటంతో రైతులకు శ్రమ తగ్గిపోయింది. కూరగాయలు, మొక్కజొన్న కంకులు పంటలను గజ్వేల్ సమీకృత మార్కెట్లో విక్రయిస్తున్న రైతులు

గజ్వేల్లో పందిరి విధానంలో సాగు చేస్తున్న బీర తోట

పండిస్తూ రాష్ట్ర రాజధాని హైదరాబాద్కు ఎగుమతి చేస్తున్నారు. గత కొన్నేళ్లుగా హైదరాబాద్ పరిసరాలకు నిత్యం తాజా కూరగాయలు పంపించటంతో జిల్లా ముందంజలో ఉంటోంది. ములుగు, వర్గల్, తూప్రాన్, మనోహరాబాద్, కొండపాక, సిద్దిపేట, దుబ్బాక తదితర మండలాల్లో కూరగాయల సాగు చేస్తున్నారు. గజ్వేల్ మండలం బంగ్లవెంకటాపూర్, కోమటి బండ, అహ్మదీపూర్, శేరుపల్లి, దిలాల్పూర్, ధర్మారె డ్డిపల్లి గిరిపల్లి, వర్గల్ మండలం పాతూరు, పాములపర్తి, గౌరారం, చౌదర్పల్లి, మర్కుక్ మండలం ఎర్రవల్లి, గణేశ్పల్లి, చిన్నకోడూరు. తొగుట, మీరు తక్కువ నీటితో కూరగాయలు పండిస్తున్న రైతులకు లాభాలు చేతికందడంతో చాలా మంది ఈ తోవలోనే సాగుతున్నారు. ప్రభుత్వం కొందరికి పందిళ్లు, డ్రిప్ పరికరాలు అందజేసి ప్రోత్సహిస్తుండగా, మరికొందరు రైతులు అందుబాటులో ఉన్న వనరులతో నీటి కుంటల సహాయంతో కూరగాయాలు పండిస్తున్నారు. మిరుదొడ్డి, తొగుట, చిన్నకోడూరు, గౌరవరం, తదితర ప్రాంతాల్లో ప్రస్తుతం ఆరుపచ్చని పంటలతో చేన్న కళకళలాడుతున్నాయి. ప్రభుత్వం మరింతగా ప్రోత్సహిస్తే ఉత్సాహంగా ముందుకు సాగుతామని రైతులు తెలిపారు. కూరగాయలు పండించే రైతులు వాటిని విక్రయించుకొని లాభం పొందేందుకు వీలుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన మార్కెట్లుకు తరలిస్తున్నారు. గజ్వేల్లోని సమీకృత మార్కెట్లో, ప్రజ్ఞాపూర్ వద్ద రాజీవ్ రహదారి పక్కన ఏర్పాటు చేసిన రైతు మార్కెట్లో నిత్యం వందలాది మంది రైతులు కూరగాయలు అమ్ముకుని లాభాలు పొందుతు న్నారు. వంటిమామిడిలో ఉన్న మార్కెట్ యార్డు వద్ద కూడా రైతులకు సౌకర్యాలు కల్పించారు. హైదరాబాద్ కు చెందిన పలు ప్రయివేటు సంస్థలు వాటి దుకాణాల్లో అమ్మేందుకు రైతుల వద్ద క్వింటాళ్ల కొద్ది కూరగాయలు కొనుగోలు చేస్తున్నారు. వాటిని సంస్థలకు తరలించుకుంటున్నారు. దీనివల్ల రైతులకు మార్కెట్ సదుపాయం కలుగుతోంది. ఆరుతడితో లాభాలు పొందుతున్నారు. రైతులు ఆరుతడి పంటలు వేసుకుని లాభాలు పొందాలని, ఇందుకు ప్రభుత్వం అన్ని విధాలా అనుకూలిస్తుంది. సుమారు 15 వేల ఎకరాలు ప్రోత్సాహంతో వివిధ కూరగాయాలు పండిస్తున్నారు. పాలకూర, పచ్చకూర, తోట కూర, చుక్కకూర, కరివేపాకు, కొత్తిమీరతో పాటు, బీర, కాకర, వంగ, సొర, మిరప, బీన్స్, దొండ, బెండకాయలు, క్యారెట్, క్యాబేజీ తదితర కూరగాయలు పండిస్తున్నారు. నిత్యం హైదరాబాద్కు 8 టన్నులకు పైగా కూరగాయలు రవాణా చేస్తున్నారు.

నీటి తడవలు ఏర్పాటు చేసి పంటలు పండిస్తున్నా..



కాలాలకు అతీతంగా నీటి తడవలు ఏర్పాటు చేసి పంటలు సాగు చేస్తున్నాం. దీపావళి కోసం బంతిపూల సాగు చేస్తున్న పూలు పూసే స్థాయికి వచ్చింది. కొంత ఆర్థికంగా బాగుంటుంది.

- రైతు నరసింహులు

అన్ని కూరగాయల పంటలు పండిస్తా.



అన్ని కూరగాయల పంటలు పండిస్తా. మార్కెట్కు తీసుకపోయి విక్రయిస్తా. కూరగాయల పంటలు ఎలాంటి నష్టం ఉండదు. నీటి నిల్వ చేసి స్ప్రింకర్లతో నీటిని అందిస్తూ సాగు చేస్తా మంచి దిగుబడి వస్తుంది.

- రైతు రామచంద్రం

లక్షలు వెచ్చించి వృధాగా వదిలేశారు

- కమర్షియల్గా వినియోగిస్తే మున్సిపల్కు ఆదాయం
- నీరుగారుతున్న ప్రభుత్వ ఆశయం



నవతెలంగాణ-దుబ్బాక

కూరగాయల వ్యాపారులు ఎండ, వానల నుంచి రక్షణ పొందుతూ తమ వ్యాపారాలను ఎలాంటి ఇబ్బందులు పడకుండా తమ వ్యాపారాల్ని కొనసాగించుకోవడం కోసం రాష్ట్ర ప్రభుత్వం లక్షల రూపాయల్ని వెచ్చించి నిర్మించిన షెడ్లు ఏళ్లతరబడి వృధాగా ఉంటున్నాయి. ఖాళీగా ఉన్న షెడ్లను షటర్లుగా మార్చి కమర్షియల్గా కిరాయిలకు ఇస్తే మున్సిపల్కు ఆదాయం సమకూరుతుంది. ఏళ్ల తరబడి వృధాగా ఉన్న ఇటు పాలకులు, అటు అధికారులు ప్రణాళిక లోపంతో ప్రభుత్వ ఆశయం బూడిదలో పోసిన పన్నీరు అవుతోంది. సిద్దిపేట జిల్లా దుబ్బాక పురపాలిక కేంద్రంలో ప్రతి శనివారం జరిగే కూరగాయల సంతతో పాటు ప్రతిరోజు కూరగాయలు అమ్ముకునేందుకు చిరు వ్యాపారుల సౌలభ్యం కోసం పట్టణ కేంద్రంలో గతంలో దాదాపుగా రూ.లక్షల నిధుల్ని వెచ్చించిన రాష్ట్ర ప్రభుత్వం సుమారుగా 50 వ్యాపార షెడ్లను నిర్మించింది. చిరు వ్యాపారులు తమ సరుకులు, కూరగాయలను వినియోగదారులకు కనిపించేలా షెడ్లు నిర్మించారు. అయినా ఏ ఒక్క వ్యాపారి కూడా ఈ షెడ్ల పైన దుకాణం ఏర్పాటు చేసుకోవడం లేదు. కేవలం పెద్ద చెరువు కట్ట ప్రారంభంలో ఉన్న పది షెడ్లను మాత్రమే వినియోగిస్తున్నారు. మిగిలిన వాటిని వృధాగా, ఖాళీగా వదిలేయడంతో అక్కడి వాతావరణం అంతా అపరిశుభ్రంగా తయారయింది. దీంతో ప్రభుత్వ ఆశయం నీరుగారిపోతుంది. ప్రభుత్వం నిర్మించిన షెడ్లు నిర్ణీత ఎత్తులో ఉండడం. మరికొన్ని షెడ్లు దూరం కావడంతో కొనుగోలుదారులకు కనిపించకపోవడం. దాంతో అక్కడ గిరాకీ ఉండదనే భావనతో వ్యాపారస్తులు తమ దుకాణాలను చెరువు కట్ట ప్రారంభంలోనే ఇరువైపులా నేలపై ఏర్పాటు చేసుకున్నారు. దీంతో నిర్మించిన షెడ్లు ఖాళీగా ఉండడంతో కేవలం వర్షానికి, ఎండకు తలదాచుకోవడానికి సంచార జాతులకు, మందుబాబులకు ఈ షెడ్లు ఆశ్రయంగా మారుతున్నాయి. పాలకులు, మున్సిపల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి ఈ షెడ్లను షెటర్లుగా చేసి చిరు వ్యాపారులకు అద్దెకు ఇస్తే యువతకు ఉపాధి మార్గాన్ని చూపిన వారవుతారని, ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

విద్యార్థులతో కలిసి తరగతి గదుల్లో ప్రయోగాలు చేయాలి

- జన విజ్ఞాన వేదిక జిల్లా ఇంచార్జ్, రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు పి. నరసింహులు



నవతెలంగాణ-సిద్దిపేట

విద్యార్థులతో కలిసి తరగతి గదుల్లో ప్రయోగాలు చేయాలని ఉపాధ్యాయులకు జన విజ్ఞాన వేదిక జిల్లా ఇంచార్జ్, రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు పి.నరసింహులు సూచించారు. సోమవారం జన విజ్ఞాన వేదిక 5వ జిల్లా మహాసభలు పట్టణంలో జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో శాస్త్ర ప్రచారాన్ని పెంపొందించడంలో భాగంగా శాస్త్రవేత్తల యొక్క జయంతులను నిర్వహిస్తూ, వారి గురించి తెలియజేయాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజా సంఘాలతో సఖ్యతగా ఉంటూ హెల్త్ క్యాంపులను కూడా నిర్వహించాలని సూచించారు. జిల్లా అధ్యక్షులు బాలరాజు మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక ప్రజలలో శాస్త్రీయ వైఖరులను పెంపొందించుటకు కృషి చేస్తూ, సైన్స్ సమ్మర్ క్యాంప్స్, చెకుముకి సైన్స్ సంబరాలను, సూర్యగ్రహణ వీక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తుందని తెలిపారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు.

నూతన జిల్లా కమిటీ

గౌరవ అధ్యక్షులుగా పి నర్సింలు, ఎం బాలరాజు, అధ్యక్షులుగా తుమ్మ సత్యం, ఉపాధ్యక్షులుగా రాజమౌళి, బాలకిషన్, రామచంద్రం, ప్రధాన కార్యదర్శిగా కనకరాజు, కార్యదర్శులుగా లింగం, ప్రశాంత్, నవీన్, కోశాధికారిగా ఎండీ అజీజ్, సబ్ కమిటీ కన్వీనర్గా విద్యకు కే మహేందర్, ఆరోగ్యంకు ఎం రామస్వామి, శాస్త్ర ప్రచారంకు జి. ప్రవీణ్ కుమార్, పర్యావరణముకు కే దేవయ్య, సాంస్కృతిక కమిటీకి బ్రహ్మం, చెకుముకి, పబ్లికేషన్స్ కి సాదత్ అలీని ఎన్నుకున్నారు.

మహాసభ- తీర్మానాలు

రాష్ట్ర ప్రభుత్వం మూఢనమ్మకాల నిర్మూలన చట్టాన్ని వెంటనే తీసుకురావాలి. అన్ని జిల్లా కేంద్రాలలో జ్ఞానిక ప్రయోగశాలలను ప్రభుత్వం ఏర్పాటు చేయాలి. ఎన్సీఈఆర్టీ పాఠ్యపుస్తకాలలో నుంచి తొలగించిన దార్విన్ సిద్ధాంతాన్ని, పిరియాడిక్ టేబుల్ను తిరిగి పునరుద్ధరించాలి. జంతువుల నుంచి జంతువులకు, మనుషులకు వచ్చే వ్యాధుల దినోత్సవం వరల్డ్ జునోసిస్ దినోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా జూలై మాసంలో నిర్వహించాలి. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

పలు మండలాల్లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



నవతెలంగాణ-సిద్దిపేట

కృష్ణాష్టమిని పురస్కరించుకుని పట్టణ 38 వార్డులోని కృషుడి దేవాలయంలో ప్రత్యేక పూజలను మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు దంపత ులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ధర్మవరం బ్రహ్మం, కో-అప్షన్ సభ్యులు బచ్చు సుజాత రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణంలోని మురళీకృష్ణ దేవాలయంలో సోమవారం కృష్ణాష్టమి సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మెన్ నేతి చిన్న రాజమౌళి గుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని, పంటలు సమృద్ధిగా పండాలని కోరారు. పట్టణ ప్రజలకు కృష్ణాష్టమి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, బీఆర్ఎస్ పార్టీ నాయకులు వినయ్ రెడ్డి, , ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మున్సిపాలిటీలోని 11వ అంగన్వాడీ కేంద్రంలో సోమవారం అంగన్వాడీ టీచర్ తాటిపా ముల కృష్ణవేణి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా చిన్నారులు కృష్ణుడు, రాధా, గోపిక, యశోద ల వేషధారణలతో అలరించారు. అనంతరం అంగన్వాడీ టీచర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు చిన్నతనం నుంచే పండుగలు, సంస్కృతి సంప్రదా యాల పట్ల మక్కువ పెంపొందించాలని వివరించా రు. తల్లిదండ్రులు తమ పిల్లలను గోపిక కృష్ణులుగా అలంకరించి మురిసిపోయారు. అలాగే సంప్రదాయ దుస్తులు, కోలాటాలతో పిల్లల చేత ఆడిస్తూ చిన్ని కృష్ణుల చేత ఉట్టి కొట్టించారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో శ్రీ కృష్ణాష్టమి జన్మదిన వేడుకలు సోమవా రం ఘనంగా నిర్వహించారు. వివధ గ్రామాల్లోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అభిషేకాలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ప్రతి ఇంట్లో చిన్న పిల్లలకు కృష్ణుని వేషధారణ వేసి అందంగా అలంకరించారు. ఉట్టి కొట్టే కార్యక్రమం చేపట్టారు. ఒకరి నొకరు శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పట్టణ కేంద్రంలోని దిశా స్కూల్లో సోమవారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వపి ంచుకున్నారు. రాధ కృష్ణుల వేషధారణలో చిన్నారుల నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. గాయత్రి వివేకానంద విద్యాలయం లోనూ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా చేసుకున్నారు. చిన్నారులు ఉట్టి కొట్టే కార్యక్రమం మంత్రముగ్ధుల్ని చేసింది. ఈ కార్యక్రమంలో దిశా, గాయత్రి, వివేకానంద విద్యాల యాల కరస్పాండెంట్లు కమలాకర్ ,భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం ,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మర్కుక్

మండల వ్యాప్తంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణ నామస్మరణతో ఆలయాలు హోరెత్తుతు న్నాయి. విగ్రహ ఊరేగింపులు వంటి సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. జన్మాష్టమి సందర్భం గా మండల పరిధిలోని చేబర్తి గ్రామంలో మాజీ జెడ్పీటీసీ యెంబరి రాంచంద్రం యాదవ్ స్వామి వారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. అనంతరం ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీకృష్ణ భగవానుడు ప్రజలకు ఆయురారోగ్యాలు, సకల సౌభాగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ గుర్రాల స్వామి, యువకులు తదితరులున్నారు.

నవతెలంగాణ-రాయపోల్

శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా దౌల్తాబాద్ మండలం ఇందు ప్రియాల్ గ్రామంలో అంగన్వాడీ కేంద్రం-3లో కృష్ణాష్టమి వేడుక లను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ మహమ్మద్ సుల్తాన మాట్లాడుతూ శ్రీకృష్ణుడు దేవకి వసుదేవులకు, దేవకి ఎనిమిదో గర్భంగా, శ్రావణ మా సము కృష్ణ పక్షం అష్టమి తిథి రోజు, కంసుడి చెరసా లలో, జన్మిం చాడు. చిన్న వయస్సు నుంచి చిలిపి పనులు చేస్తూ వెన్నె దొంగ, గోపికల మనస్సు దోచి గోవర్ధన పర్వతాన్ని చిటికాన వేళ్ళు పై లేపి, పాండవులకు, కౌరావులకు యుద్ధంలో పాండవుల వెనుక ఉండి గెలిపించిన శ్రీష్ణుడు అలాంటి దేవుడుని జన్మదిన వేడుకలు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. విద్యార్థులు కృష్ణుడి వేశాధారణ, రాధామ్మ, గోపికలు వేశాధాం ణలో నృత్యాలు కనులపండగల చేసుకోవడం జరిగిందని అన్నారు. విద్యార్థుల నాట్యలు ఆకాటు కున్నాయి. ఈ కార్యక్ర మంలో ఆయా పెంటమ్మ, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట

లిటిల్ బర్డ్స్ పాఠశాలలో పాఠశాల యాజమా న్యం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం మండలంలోని వెంకట్రావు పేట పాఠశాల లిటిల్ బర్డ్స్ పాఠశాల విద్యార్థుల చేత గోపిక, కృష్ణుని వేశాల నృత్యాలు చేశారు. అనం తరం ప్రధానోపాధ్యాయులు తగరం అశోక్ మాట్లాడుతూ సాముస్కృతిక సంప్రదాయాన్ని కాపాడుకో వాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. చిన్నారులతో గోపిక, శ్రీకృష్ణుని వేశాలతో చిన్నారులు చేసిన నృత్యాలు అలరించాయి. పాఠశాల ప్రాంగణంలో ఉట్టి కట్టి కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, నరేష్, నవణీత, రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-కొమురవెల్లి

కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఆలయ ఒగ్గు పూజారుల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణ జన్మాష్టమి నీ పురస్కరి ంచుకొని ఉట్టి కొట్టారు. స్వామివారి ఉత్సవ మూర్తుల ను పురవీధులలో ఊరేగింపు జరిపారు. దేవాలయ ఒగ్గు పూజారుల ఆధ్వర్యంలో పెద్దపట్నం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వా హణాధికారి బాలాజీ, ఏ ఈ ఓ బుద్ధి శ్రీనివాస్, పర్యవేక్షకులుసురేందర్, శ్రీరాములు, ఎలక్ట్రికల్ ఏఈ భాస్కరరావు, దేవాలయ ఒగ్గు పూజారులు ఆలయ అర్చకులు సిబ్బంది గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు

ట్రాఫిక్ నియమాలు పాటించకపోతే చట్టరిత్య కఠిన చర్యలు



- తొగుట సీఐ షేక్ లతీఫ్

నవతెలంగాణ-రాయపోల్

రోడ్డు ప్రమాదాల నివారణ, అక్రమ రవాణా, దొంగతనాల నివారణ, రోడ్డు నిబంధనలు పాటించకుండా నెంబర్ ప్లేట్ లేని వాహనాలు నడప రాదని వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగిందని తొక్కుట తొగుట సీఐ షేక్ లతీఫ్ అన్నారు. బుధవారం తొగుట సీఐ లతీఫ్ ఆధ్వర్యంలో దౌల్తాబాద్ మండల కేంద్రంలో మూడు ప్రదేశాలలో నాకాబంది (వాహనాల తనిఖీ) నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాలు, అక్రమ రవాణా, దొంగతనాల నివారణ గురించి వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగింది. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా నెంబర్ ప్లేట్ లేని తదితర ట్రాఫిక్ వైలేషన్ పై 110 వాహనాల పై కేసులు నమోదు చేయడం జరిగిందని, 4 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగింది. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వైలేషన్స్ చేసిన వాహనదారుల పై 110 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన నలుగురి పై డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగింది. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలు అక్రమ రవాణా నివారించడం గురించి తదితర అంశాలను దృష్టిలో ఉంచుకొని వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగిందన్నారు. తరచుగా సర్ప్రైజ్ వాహనాల తనిఖీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తొగుట సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు ప్రేమ్ దీప్, రవి కాంతారావు, శ్రీనివాస్, రఘుపతి, ఏఎస్ఐ అమృత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.